# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

**98665 32777**

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA Telugu News Paper

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక — నిజం మా నైజం


పంచాంగం - 09 డిసెంబర్ 2025 - మంగళవారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - హేమంత ఋతువు
మార్గశిర మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:38
సూర్యాస్తమయం - సా. 5:38
తిథి - పంచమి మ. 2:35 వరకు
తరువాత షష్ఠి
సంస్కృత వారం - భౌమ వాసరః
నక్షత్రం - ఆశ్లేష రా. 2:22ం వరకు
తరువాత మఖ
యోగం - ఇంద్ర మ. 2:29 వరకు
కరణం - తైతుల మ. 2:35 వరకు, తైతుల మ. 2:35 వరకు
వర్జ్యం - మ. 3:24 నుండి సా. 4:58 వరకు
దుర్ముహూర్తం - ఉ. 8:50 నుండి ఉ. 9:34 వరకు, రా. 10:50 నుండి రా. 11:42 వరకు
రాహుకాలం - మ. 2:53 నుండి సా. 4:15 వరకు
యమగండం - ఉ. 9:23 నుండి ఉ. 10:46 వరకు
గుళికాకాలం - మ. 12:08 నుండి మ. 1:30 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 5:02 నుండి తె. 5:50 వరకు
అమృత ఘడియలు - రా. 12:48 నుండి రా. 2:22 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:46 నుండి మ. 12:30 వరకు


సంపుటి: 3 సంచిక: 75 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ మంగళవారం, డిసెంబర్ 09 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


## మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా
# వందేమాతరం

**వేదకాలం నుంచి మాతను కొలవడం ఆదర్శం**
**అదే స్ఫూర్తితో వందేమాతర గీతం రచన**
**దేశ స్వాతంత్ర్యానికి వందేమాతరం ప్రేరణ**
**ఈ గీతమే జనప్రవాహాన్ని కదలించింది**
**బ్రిటిష్ వారితో పోరాటంలో ముందు నిలిచింది**
**కానీ..నెహ్రూ ఈ గీతాన్ని అవమానించాడు**
**జిన్నా ఉద్యమానికి తలొగ్గిన నెహ్రూ**
**వందేమాత్రం 150 ఏళ్ల ప్రస్తానంపై లోక్‌సభలో మోడీ ప్రసంగం**




**న్యూఢిల్లీ,డిసెంబర్ 8 :** దేశ స్వాతంత్ర్యానికి వదేమాతర గీతం ప్రేరణ అని ప్రధాని మోడీ అన్నారు. కోట్లాది మంది భారతీయులు ఈ గీతానికి ఉత్తేజితులై స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని అన్నారు. ఇది దేశానికి ప్రేరణ ఇచ్చిన గీతమని, స్వాంతంత్ర్య సముపార్జనకు నాందిగా మారిందని అన్నారు. లోక్‌సభలో వందేమాతర గీతం 150వ వార్షికోత్సవంపై జరిగిన చర్చలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ చర్చ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. బకించంద్ర ఛటోపాధ్యాయ రాసిన వందేమాతర గీతం బెంగాల్‌లో బాగా ప్రాచుర్యం అయినట్లు మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా వార పత్రిక 'ఇండియన్ ఒపినియన్'లో డిఎంబర్ 2, 1905న రాశారు. బెంగాల్ స్వదేశీ ఉద్యమ సమయంలో బకించంద్ర రాసిన పాటను పాడటానికి లక్షలాది మంది ప్రజలు గుమిగూడి భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ పాట ఎంతగా ప్రాచుర్యం పొందింది అంటే..

మిగతా2లో...

## అట్టహాసంగా తెలంగాణ
# రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- **సమ్మిట్‌ను ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**
- **వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్**
- **2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్ష**



**హైదరాబాద్,డిసెంబర్ 8 :** నెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా ప్రారంభమైంది. సమ్మిట్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు.సోమవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ వర్మ మాట్లాడుతూ.. తెలంగాణ 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం దోహదపడుతోందని గవర్నర్ పేర్కొన్నారు. సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, దేశ విదేశాల నుంచి వచ్చిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొన్నారు. పెట్టుబడులు, ఉపాధి, ఇన్నోవేషన్ ప్రధాన లక్ష్యంగా 27 అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సదస్సును

మిగతా2లో...

## నిర్వహణా లోపమే ఇండిగో సంక్షభానికి కారణం

**భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా చర్యలు**
**మరిన్ని ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించే యత్నం**
**రాజ్యసభలో మంత్రి కె.రామ్మోహన్ నాయుడు**


2లో

## తెలంగాణ రైజింగ్
# అన్‌స్టాపబుల్

**రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి**
**కొత్త రాష్ట్రం అయినా అభివృద్ధిలో దూకుడు**
**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ మా లక్ష్యం**
**దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది ఆశయం**
**గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలు**
**క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్ అమలు**
**అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములు**
**పెట్టుబడులకు తెలంగాణ అన్ని విధాలుగా అనుకూలం**
**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవంలో సింఎం రేవంత్ రెడ్డి**





**హైదరాబాద్,డిసెంబర్ 8 :** తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ అంటూ రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావా లని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపో తోందని అన్నారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేదే తమ ఆశయమన్నారు. ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న ' తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు, అభిప్రాయాలు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది తమ ఆశయమన్నారు. లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం మాకుంది. అందరి సహకారంతో మా లక్ష్యాన్ని అందుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో తెలంగాణ భవిష్యత్

మిగతా2లో...

## వందేమాతరంపై ఇప్పుడే ఎందుకు చర్చ?

**ఎందుకంటే..బెంగాల్ ఎన్నికలు మాత్రమే**
**అలాగే సమస్యల నుంచి దృష్టి మళ్లించడం కూడా**
**నెహ్రూ విజన్‌తోనే నేటి సాంకేతకి ప్రగతి సాగింది**
**లోక్‌సభలో వందేమాతరంపై ప్రియాంక ప్రసంగం**


2లో




## హైదరాబాద్ దేశ అర్థిక వ్యవస్థకు మూలస్తంభం

**ఐటి, ఇన్నోవేషన్, ఫార్మా, ఏరోస్పేస్ టెక్నాలీజలకు కేంద్రం**
**హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీనిపెంచేందుకు కలసికట్టుగా కృషి**
**ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరణ**
**తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్, 8 :** హైదరాబాద్ కేవలం ఓ రాష్ట్రానికి రాజ ధాని నగరం కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

మిగతా2లో...

## రేవంత్ రెడ్డి
# బిల్డప్ బాబాయ్

**అబద్దాలే ఆయన శ్వాసగా పాలన**
**రేవంత్‌ది ప్రైవేట్ లిమిటెడ్ పాలన**
**రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత ఏదీ**
**రెండేళ్ల పాలనపై బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు**



**హైదరాబాద్,డిసెంబర్ 8 :** రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శక లేదని, ఆత్మస్తుతి, పరనిం ద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమ ంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పార్టీ నేతలతో

మిగతా2లో...



## ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

**- క్యాట్ ఉత్తర్వులపై హైకోర్టు స్టే**

**హైదరాబాద్,డిసెంబర్ 8:** ఏఎస్ అధికారి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలికి సూచించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ గత ఏడాది అక్టోబర్‌లో కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చింది. వాటిని ఆమె క్యాట్‌లో సవాలు చేశారు. దీంతో ఆమ్రపాలిని

మిగతా2లో...

## మరోమారు దావోస్‌కు
# చంద్రబాబు

**- జనవరి 19 నుంచి 23వ పర్యటన**


2లో

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా వందేమాతరం

(మొదటి పేజీ తరువాయి)

ఈ గీతమే మన జాతీయ గీతంగా మారింది. ఈ పాట భావాలు గొప్పవి. ఇది ఇతర దేశాల పాటల కంటే తియ్యగా ఉంటుంది. దేశభక్తిని మేల్కొల్పడం దీని ఏకైక లక్ష్యం. ఇది భారతదేశాన్ని తల్లిగా చూస్తుంది' అని అన్నారు. రుగ్వేదంలోని శ్లోకాన్ని, రామాయణంలో రాముడు పలికిన వాక్యాలను ఈ సందర్భంగా ప్రధాని మోడీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. దేశమంటే మన మాతృభూమిగా కొలవడం అనాదిగా వస్తోందని, వందేమాతర గీతానికి ఇవే ప్రేరణలని అన్నారు. లోక్‌సభలో వందేమాతరంపై జరుగుతున్న ప్రత్యేక చర్చ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై, భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ గతంలో జాతీయ గీతాన్ని 'తుక్డే తుక్డే' చేసినట్టు ఆరోపించారు. అలాగే, వందేమాతరంతో ముస్లింలను రెచ్చగొట్టే విధంగా ఉందని నెహ్రూ పేర్కొన్నాడని చెప్పారు. సభలో 'షేమ్ షేమ్' నినాదాలు వినిపించినప్పటికీ, మోడీ వ్యాఖ్యానిస్తూ.. గత శతాబ్దంలో కొన్ని శక్తులు జాతీయ గీతానికి సర్వనాశనం చేశాయని పేర్కొన్నారు. ఆ చరిత్రను వచ్చే తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనదేనని ప్రధాని మోడీ అన్నారు. 1937లో మహమ్మద్ అలీ జిన్నా నేతృత్వంలోని ముస్లిం లీగ్ వందేమాతరానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించిందని ప్రధాని మోడీ గుర్తు చేశారు. అయితే, కాంగ్రెస్, నెహ్రూలు ఆ పోరాటాన్ని ఎదిరించ కుండా, వందేమాతరం పై విచారణకు ఆదేశాలు జారీ చేశారని విమర్శించారు. జిన్నా ఆందోళన తరువాత సుభాష్ చంద్ర బోస్‌కు నెహ్రూ రాసిన లేఖలో- వందేమాతరం మొత్తం చదివిన తరువాత అది ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందని భావిస్తున్నానని ఆయన వెల్లడించారు. అలాగే, అత్యవసర పరిస్థితి కాలాన్ని గుర్తు చేసుకుంటూ.. వందేమాతరం 50 సంవత్సరాలు పూర్తయ్యే సమయానికి దేశం మొత్తం బ్రిటిష్ వారి పాలనలో ఉండగా.. 100 ఏళ్లు పూర్తి అయ్యే సమయానికి దేశంలో అత్యవసర పరిస్థితి దేశాన్ని కబలించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను జైలులో పెట్టిన ఆ కాలం భారత చరిత్రలో బ్లాక్ డేస్ గుర్తించబడిందని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. అయితే, వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆ గీతానికి గౌరవం తిరిగి తీసుకురావాల్సిన సమయం ఇదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. 1875లో బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ రచించిన ఈ గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరిగా నిలిచిందని ప్రశంసించారు. వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పార్లమెంట్ ఉభయ సభల్లో 10 గంటల ప్రత్యేక చర్చను ఏర్పాటు చేసింది.

# అట్టహాసంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ... నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ముందుకెళ్తోందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వెల్లడించారు. వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్ కొనసాగుతోందన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో స్థిరమైన, పారదర్శకమైన ప్రభుత్వం ఉందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వివరించారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని నోబెల్ అవార్డు గ్రహీత కైలాశ్ సత్యార్థి తెలిపారు. తెలంగాణ ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో 20 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందని చెప్పారు. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని గుర్తు చేశారు. వికసిత్ భారత్ లక్ష్యం దిశగా తెలంగాణ వేగంగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. సంస్కృతి,కళలు,టెక్నాలజీ, పరిశ్రమల హబ్‌గా తెలంగాణ ఉందన్నారు. ఐకమత్యంతోపాటు శాంతియుత పరిస్థితులతోనే అభివృద్ధి సాధ్యమని కైలాశ్ సత్యార్థి వివరించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం ప్రారంభమైంది. ఈ సమ్మిట్ మంగళవారంతో ముగియనుంది. ఈ సమ్మిట్‌కు సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు కేంద్ర మంత్రులు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తోపాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. దాదాపు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు, అతిథులు ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు. దేశ, విదేశీ ప్రముఖులు ఈ సమ్మిట్‌కు హాజరయిన నేపథ్యంలో భారీగా బందోబస్తును ఏర్పాటు చేశారు.

# సిద్ధరామయ్య ఎన్నికపై సవాల్

## ● నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 8 :** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది . 2023లో వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ కె శంకర అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌కు సమాధానం ఇవ్వాలని సిద్ధరామయ్యను ఆదేశిస్తూ కోర్టు ఇవాళ నోటీసులు జారీచేసింది.కాగా 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధన ప్రకారం సిద్ధరామయ్య అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని, వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నిక చెల్లదని ప్రకటించాలని పిటిషనర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. దాంతో పిటిషనర్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు ఇవాళ సిద్ధరామయ్యకు నోటీసులు జారీచేసింది.ఒకవైపు కర్ణాటకలో సీఎం మార్పుపై ఊహాగానాలు తీవ్ర స్థాయిలో చక్కర్లు కొడుతున్న వేళ సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశమైంది. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో డీకే శివకుమార్‌కు ఆర్థిక నేరాల విభాగం నోటీసులు జారీచేసింది. ఆర్థిక విషయాలు, లావాదేవీలపై శివకుమార్ వివరణ కోరుతూ ఇక్షచి నోటీసులు ఇచ్చింది.

# నిర్వహణా లోపమే ఇండిగో సంక్షోభానికి కారణం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 8 :** ఇండిగో నిర్వహణ వైఫల్యమే ప్రస్తుత పరిస్థితులకు దారితీసిందని పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అన్నారు.'ఇండిగో సంక్షోభం' నేపథ్యంలో రామ్మోహన్ నాయుడు సోమవారం పార్లమెంట్‌లో ఓ ప్రకటన చేశారు. భవిష్యత్తులో ఇతర ఎయిర్‌లైన్స్ నుంచి ఇలాంటివి పునరావృతం కాకుండా మా చర్యలు ఉండనున్నాయి. భారతదేశంలో కొత్త విమానయాన సంస్థ ప్రారంభం కావడానికి ఇదే మంచి తరుణం. పోటీ సంస్థలు ఏర్పాటయ్యేలా చర్చలు జరపనున్నాం అని మంత్రి రాజ్యసభలో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఇండిగో సంక్షోభంపై చర్చ జరపాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందించి ప్రకటన చేశారు. విమానయాన సిబ్బంది పని గంటలపై పరిమితులకు సంబంధించిన నిబంధనలను ఇండిగో సరిగా అమలుచేయకపోవడమే సర్వీసుల రద్దుకు దారితీసిందని వెల్లడించారు. ఏవియేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్ ఈ అంతరాయాలకు కారణం కాదని తెలిపారు. సిబ్బందికి సంబంధించిన రోస్టరింగ్ విధానాన్ని సరిగా అమలుచేయలేదు.ఈ వైఫల్యానికి ఏఎంఎస్ఎస్ సిస్టమ్ కారణం కాదు. డిసెంబర్ ఒకటిన రోస్టరింగ్ నిబంధనలకు సంబంధించి ఇండిగోతో సమావేశం నిర్వహించాం. ఆ సంస్థ ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలపై మేం స్పష్టత ఇచ్చాం. అప్పుడు వారు ఎలాంటి సమస్యలను ప్రస్తావించలేదు. ఇక సమస్యను పరిష్కరించేందుకు ఎయిర్‌లైన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం కొన్ని రోజులుగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న తీవ్ర అంతరాయానికి చింతిస్తున్నాను. ఈ సమస్యను మేం తేలిగ్గా తీసుకోలేదు. ఇప్పటికే దర్యాప్తునకు ఆదేశించాం. ఇదిలాఉంటే.. ఇండిగో వ్యవహారంపై కేంద్రం ఇప్పటికే ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. కొద్దిరోజులుగా సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. మొత్తం నలుగురు సభ్యులతో కూడిన కమిటీని పౌర విమానయాన శాఖ ఏర్పాటుచేసింది. ఈ కమిటీలో డీజీసీఏ జాయింట్ డైరెక్టర్ సంజయ్ కె.బ్రహ్మనే, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్ గుప్తా, సీనియర్ ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ కెప్టెన్ కపిల్ మాన్‌గ్లిక్, ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ రాంపాల్ ఉన్నారు. వీరు భవిష్యత్తులో ఎలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా కొన్ని సిఫార్సులు కూడా చేయనున్నారు.

# తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్

(మొదటి పేజీ తరువాయి)

విజన్‌ను స్పష్టంగా వివరించారు. దేశ భవిష్యత్ కోసం రాజ్యాంగ సభ ఏర్పాటు చేసి భారత రాజ్యాంగ నిర్మాతల దృష్టిని గౌరవించడం చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలని ఆయన అన్నారు. విడిపోయిన తర్వాత ప్రజా పోరాటంతో సాధించిన ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ 2014లో సోనియా గాంధీ, డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో భారత పటంలో చోటు చేసుకుందని గుర్తు చేశారు. గత దశాబ్దంలో రాష్ట్రం అత్యధిక అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగిందన్నారు. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికల కోసం నిపుణుల కమిటీ ఏర్పాటుతో 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్'ను సిద్ధం చేసినట్లు సీఎం వెల్లడించారు. ఈ డాక్యుమెంట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా రూపొందించబడిందని, నీతి ఆయోగ్, నిపుణుల సూచనలు ప్రధాన పాత్ర పోషించాయని చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదగడం ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నా.. దేశ జిడిపిలో 5 శాతం వాటా సాధించిన తెలంగాణ 2047 నాటికి దాన్ని 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. రాష్ట్ర అభివృద్ధి కోసం మొదటిసారి క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్‌ను అమలు చేస్తున్నామన్నారు. చైనా గ్వాంగ్‌డాంగ్ మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని.. జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాల పోటీ స్థాయికి తెలంగాణను తీసుకెళ్లే ప్రణాళిక ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములని.. వారికి ఈ సందర్భంగా ఆహ్వానం పలుకుతున్నట్లు సీఎం అన్నారు. కష్టం అయితే వెంటనే చేయండి.. అసాధ్యమైతే డెడ్‌లైన్ పెంచుతాం అని సందేశం ఇచ్చారు. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించాం. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించాం. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నాం. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో సహకరించిన వారందరికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధికి పారిశ్రామిక వేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ వేశారని వివరించారు. అలాగే తాము సైతం తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలనుకున్నామన్నారు. 2047 నాటికి భారత దేశ జీడీపీలో 10 శాతం వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది తమ లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. ఇలా తెలంగాణను మూడు భాగాలుగా విభజించి.. ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశిరచు కున్నామని వివరించారు. ఇలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే మొట్టమొదటిదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందుకోసం కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ, రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ మోడల్స్ నిర్దేశించామని చెప్పారు. ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్-డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. చైనాలోనే ఈ ప్రావిన్స్ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అని తెలిపారు. 20 ఏళ్లలో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులతోపాటు వృద్ధి రేటు సాధించారని వివరించారు. తెలంగాణలో సైతం తాము అదే నమూనాను అనుసరించాలని భావిస్తున్నామని చెప్పారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి తామేంతో ప్రేరణ పొందామన్నారు. ప్రస్తుతం ఆయా దేశాలతో తాము పోటీ పడాలనుకుంటున్నామని తెలిపారు. ఈ విజన్ కష్టంగా అనిపించవచ్చు.. కానీ ఆ విజన్‌ను సాధించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# వందేమాతరంపై ఇప్పుడే ఎందుకు చర్చ?

**న్యూఢిల్లీ,డిసెంబర్ 8 :** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు అవుతున్నదని, ఇప్పుడు వందేమాతరంపై చర్చ దేనికని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ ప్రశ్నించారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్రం ఇవాళ లోక్‌సభలో ఈ గేయంపై చర్చ చేపట్టింది. ఈ చర్చలో పాల్గొన్న ప్రియాంకాగాంధీ ప్రభుత్వాన్ని పైవిధంగా ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు వందేమాతరంపై చర్చ చేపట్టడానికి రెండే రెండు కారణాలు ఉన్నాయని ప్రియాంకాగాంధీ చెప్పారు. అందులో మొదటిది వచ్చే ఏడాది జరగనున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు కాగా, రెండోది దేశ ప్రజల దృష్టిని భవిష్యత్తు వైపు మళ్లకుండా గతంపైనే నిలిపి ఉంచడం కోసమని ఆమె వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ మంచి ప్రసంగం చేశారు కానీ, నిజాలు చెప్పడంలో ఆయన బలహీనంగా కనిపించారని అన్నారు.అంతేగాక 'మీరు ఎన్నికల కోసం పనిచేస్తుంటే మేం దేశ ప్రజల కోసం పనిచేస్తున్నాం' అని బీజేపీని ఉద్దేశించి ప్రియాంకాగాంధీ అన్నారు. మేం ఎన్ని ఎన్నికలు ఓడిపోయామనేది విషయం కాదని, మేం ప్రజల కోసం మీతో, మీ సిద్ధాంతాలతో పోరాడుతూనే ఉంటామని చెప్పారు. దేశం కోసం మా పోరాటం కొనసాగుతుందని, మా పోరాటాన్ని మీరు అడ్డుకోలేరని వ్యాఖ్యానించారు.

# మరోమారు దావోస్‌కు చంద్రబాబు

## ● జనవరి 19 నుంచి 23వ పర్యటన

**అమరావతి,డిసెంబర్ 8 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. వచ్చే ఏడాది జనవరి 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు దావోస్‌లో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. దావోస్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు సీఎం చంద్రబాబు హాజరు కానున్నారు. చంద్రబాబు బృందంలో మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ ఉన్నారు. ఈ మేరకు సీఎం దావోస్ పర్యటన షెడ్యూల్‌ను అధికార వర్గాలు ఖరారు చేశారు. సోమవారం దావోస్ పర్యటనకు సంబంధించిన ప్రకటన విడుదల చేశారు. అయితే దావోస్ పర్యటనలో పలువురు పారిశ్రామికవేత్తలను కూడా సీఎం కలిసే అవకాశాలు ఉన్నాయి. ఏపీకి కావాల్సిన పెట్టుబడులపై పారిశ్రామిక వేత్తలతో చంద్రబాబు చర్చించే ఛాన్స్ ఉంది. ఏపీ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇందులో భాగంగానే ఇప్పటికే అమెరికాలోని డల్లాస్‌లో లోకేశ్ పర్యటిస్తున్న విషయం తెలిసిందే.

# రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్

(మొదటి పేజీ తరువాయి)

కలిసి రేవంత్ రెండేండ్ల పాలనపై తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు. ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమీ లేదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు. రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టాం. ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతీరోజు ప్రజల్ని కలుస్తానని రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పారు. రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. నాలుగైదు రోజులు మంత్రులు వచ్చారు.. ఆ తర్వాత వాళు కూడా పత్తా లేరు. ఐటీఐకి, ఐఐటీ, ఐఐఐటీకి తేడా కూడా తెలియని మూర్ఖుడు ఈరోజు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్నాడు. కల్యాణలక్ష్మి చెక్కులు తీసుకునేందుకు మహిళలు వారి పిల్లలతో వస్తున్నారు. పెళ్లికి సహాయం చేస్తున్నావా లేక పిల్లల 21వ రోజుకు సహాయం చేస్తున్నావా?. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకానికి ఇవ్వాల్సిన రూ.980 కోట్ల నిధులు పెండింగ్‌లో పెట్టింది. అవినీతి ఎలా చేయాలో కాంగ్రెస్ పాలన చూసి నేర్చుకోవాలి. కరప్షన్ నేర్పడానికి కాలేజీ పెడితే.. తెలంగాణ కాంగ్రెస్ కరప్షన్ పాలనను ఒక సిలబస్ మోడల్‌గా పెట్టొచ్చు.బిల్లు రావాలి అంటే 30 శాతం ఇవ్వాలి. భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్, ఆర్ఆర్ ట్యాక్స్ తీసుకువచ్చారు.

# ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ మళ్లీ హైకోర్టులో అప్పీలు చేసింది. ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని డీవోపీటీ వాదించింది. హరికిరణ్ రిజర్వ్ కేటగిరీ కాబట్టి ఆయనతో ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని వివరించింది. ఈ క్రమంలో క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# హైదరాబాద్ దేశ అర్థిక వ్యవస్థకు మూలస్తంభం

(మొదటి పేజీ తరువాయి)

ఐటీ హబ్‌గా, ఇన్నొవేషన్ కారిడార్‌గా, ఫార్మాసూటికల్ క్యాపిటల్‌గా, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్‌గా వర్ధిల్లుతోంది. ఈ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని మరింత పెంచేందుకు అందరమూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా వెలుగొందాలని తరచూ ప్రధాని మోదీ పిలుపునిస్తూ ఉంటారు. అయితే రాష్ట్రాల సహకారంతోనే ఈ కల సాకారమవుతుందని ఆయన అన్నారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా మొదలైంది. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అనేక విషయాలపై మాట్లాడారు. హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతో సంప్రదాయం, శాస్త్ర పరిజ్ఞానంతో ఆధ్యాత్మికత, వారసత్వ సంపదతో సృజనాత్మకత కలగలిసి ఉంటాయని అన్నారు. తెలంగాణ ఏర్పడిన 2014లోనే మార్పు, పారదర్శకత నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది. పేదరిక నిర్మూలన, డిజిటల్ సాధికారత, వడివడిగా మౌలికవసతుల కల్పన, రైతుల సంక్షేమం, స్టార్టప్స్ కు ప్రోత్సాహం ఇలా అన్ని రంగాల్లో మున్ముందుకు సాగిపోతోందన్నారు. పరిశ్రమలను, స్టార్టప్స్ ను, టాలెంట్ ను, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో రాష్ట్రాలు పోటీ పడాలి. రాష్ట్రాల మధ్య సుహృద్భావ పోటీతోనే ప్రమాణాలు పెరగడంతో పాటు సంస్కరణలకు వీలు కలుగుతుందని.. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. 2014 నుంచి 25 వరకు 748.78 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు దశాబ్దంతో పోలిస్తే ఏకంగా 143 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రహిత పాలన పెరిగింది. దీంతో పెట్టబడిదారుల్లో నమ్మకం పెరిగింది. భారత్‌ను పెట్టుబడులకు సురక్షితమైన దేశంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులు భావిస్తున్నారు. 'ఆత్మ నిర్భర్ భారత్', 'మేకిన్ ఇండియా' ద్వారా భారత్ మొబైల్ ఫోన్ల తయారీ రంగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా అవతరిం చింది. 2014లో రెండు యూనిట్లు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య ఏకంగా 300 యూనిట్లకు పెరిగింది. రక్షణ రంగం ఎగుమతులు 2013-14లో రూ.686 కోట్లు ఉండగా, ఇప్పుడు 34 రెట్లు పెరిగి ఏకంగా రూ.23,622 కోట్లకు ఎగబాకాయి. ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు 2014లో 74 ఉండగా, ఇప్పుడు అది రెట్టింపై 160కి పెరిగాయి.

TO-DAY TELANGANA Telugu News Paper టుడే తెలంగాణ తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# నకిలీ బంగారం అమ్ముతున్న ముఠా ను అరెస్టు చేసిన సూర్యాపేట రూరల్ పోలీసులు



- నలుగురు నిందితుల అరెస్ట్
- 12 లక్షల రూపాయల నగదు స్వాధీనం
- 5 నకిలీ బిస్కెట్లు స్వాధీనం

**టుడే తెలంగాణ న్యూస్ (సూర్యాపేట)** సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించి కేసు వివరాలు అరెస్టు వివరాలు వెల్లడించిన సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తక్కువ ధరకు బంగారం వస్తుందంటే ఎవరూ నమ్మవద్దు తక్కువ దొరకు బంగారం రాదు అని గుర్తుంచుకోవాలి. ఎవరైనా తక్కువ ధరకు బంగారం ఇస్తానంటే అది నకిలీ బంగారం అని గుర్తించండి పోలీస్ వారికి సమాచారం అందించండి అని ప్రజలను ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ఎస్పీ కేసు వివరాలు వెల్లడిస్తూ ఈనెల ఆరవ తేదీ హనుమకొండ కు చెందిన సూర్యనేని వెంకటేశ్వర రావు అనే వ్యక్తి సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు నకిలీ బంగారంకు సంబంధించి మోసపోయినట్లు మొదటి నిందితుడు నాగేశ్వరరావు, నాలుగోవ నిందితుడు నరేష్, ఏడవ నిందితుడు అదినారాయణ, మూడవ నిందితుడు శ్రీనివాసరావు మరి కొంతమంది కలిసి నకిలీ బంగారం అంటగట్టి 12 లక్షల రూపాయలు తీసుకొని మోసం చేసినట్లు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. దీనిపై సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. దర్యాప్తులో భాగంగా ఈరోజు సూర్యాపేట రూరల్ పోలీసులు బాలెంల గ్రామ శివారు ఖమ్మం జాతీయరహదారి పై ఓవర్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా కొంతమంది వ్యక్తులు కారులో, చుట్టుప్రక్కల ప్రాంతంలో అనుమానాస్పదంగా కనబడగా పోలీసు వారు గుర్తించి వారిని పట్టుబడి చేసే సమయంలో కారులో ఉన్న వ్యక్తులు పారిపోయారు, అక్కడ ఉన్న నలుగురు వ్యక్తులను పట్టుబడి చేయడం జరిగింది. వీరిని విచారించగా సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ కు చెందిన ఇర్రి నరేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా, పల్నాడు జిల్లాకు చెందిన మేడి ఆదినారాయణ, యోగి రెడ్డి, పిట్ట నాగిరెడ్డిగా తెలపడం జరిగింది. కేసు వివరాల్లోకి వెళితే గత నెల 25వ తేదీన ఇర్రి నరేష్ కు సుధాకర్ అనే వ్యక్తి ఫోన్ చేసి తనకు తెలిసిన నాగేశ్వరరావు అనే వ్యక్తి వద్ద బంగారం ఉంది అట్టి బంగారం తక్కువ ధరకు అమ్ముతాడు ఆ బంగారాన్ని మనం రూ.90 వేల అమ్మి పెడితే కమిషన్ ఇస్తాడు అని చెప్పగా ఒప్పుకుని బంగారం చూడాలని నరేష్ తెలపగా 27వ తేదీన సూర్యాపేట పట్టణంలో హైటెక్ బస్టాండ్ వద్ద ఇర్రీ నరేష్, సుధాకర్ లు కలవడం జరిగినది, సుధాకర్ వెంట మరి కొంత మంది శ్రీనివాసరావు, చంద్ర ఆదినారాయణ వచ్చారు. వీరు అందరూ కలిసి బాలెంల గ్రామ శివారులో అరుణ టిఫిన్ సెంటర్ వెనుక ఇంట్లో నివాసం ఉంటున్న నాగేశ్వరరావు ఏ రాజారం అనే మొదటి నిందితుడి ఇంటికి వెళ్లినారు. అప్పుడు ఇంట్లో నాగేశ్వరరావు మరియు అతని తమ్ముడు బాల ఇద్దరు ఉన్నారు వారి వద్ద ఉన్న నకిలీ బంగారం బిల్లలు చూయించి ఇవి ఒక్కొక్కటి 20 గ్రాములు ఉన్నవి వీటిని అమ్మి పెడితే 10% కమిషన్ ఇస్తామని నరేష్ కు తెలపగా సులభంగా డబ్బులు వస్తాయని ఉద్దేశంతో నరేష్ బంగారం అమ్ముటకు ఒప్పుకుని కన్నయ్య అనే ఆటో డ్రైవర్ ను వారికి పరిచయం చేసి బంగారం తక్కువకు ధరకు ఉందని దానికి బిల్లులు ఉండవు అని తెలిపినారు. నరేష్ కు ఇది నకిలీ బంగారం అని తెలిసినప్పటికీ కన్నయ్యకు అసలు బంగారం అని తెలిపి 90 వేలకు అమ్మితే మనకు 10 శాతం కమిషన్ వస్తుందని తెలిపినాడు. కన్నయ్య అనే ఆటో డ్రైవర్ తన ఆటోలో ప్రయాణిస్తున్న హనుమకొండకు చెందిన వెంకటేశ్వరరావు మరియు లీలా అనే వారికి తక్కువ ధరకు అనగా తులం 90 వేల రూపాయలకు వస్తుందని చెప్పిగా నమ్మిన వెంకటేశ్వరరావు బంగారం తీసుకోవడానికి ఒప్పుకుంటాడు. ఈనెల 6వ తేదీన మూడు గంటల సమయంలో వెంకటేశ్వరరావు, లీలా ను తీసుకొని మూడు గంటల సమయంలో సెవెన్ హొటల్ వద్దకు రాగా అక్కడ ఉన్న సుధాకర్, ఆదినారాయణ, శ్రీనివాసరావు, యోగా రెడ్డి, నాగిరెడ్డి, చంద్ర లు వెంకటేశ్వరరావు వద్ద ఉన్న ఐదు లక్షలు, మామిడి లీల వద్ద ఉన్న ఏడు లక్షల రూపాయలు మొత్తం 12 లక్షల రూపాయలు చూసి వారిని బాలెంల గ్రామంలో గల నాగేశ్వరరావు ఇంటికి తీసుకువెళ్ళడం జరిగినది. 10 బంగారం బిళ్ళలు కొనడానికి అంగీకరించి వారి వద్ద ఉన్న డబ్బు 12 లక్షల రూపాయలు తీసుకొని వారికి ఐదు బిల్లలు ఇవ్వడం జరిగింది. మిగతా డబ్బు చెల్లించిన తర్వాత ఐదు బిళ్ళలు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పోలీసు వారు తనిఖీలు నిర్వహిస్తారు దొరికిపోతామని ఉద్దేశంతో డబ్బును ఇర్రి నరేష్ వద్ద ఉంచాలని నాగేశ్వరరావు చెప్పినాడు.




ఈరోజు అనగా 8వ తేదీన నాగేశ్వరరావు నరేష్ కు ఫోన్ చేసి డబ్బులు తీసుకొని బాలెంల పై ఓవర్ బ్రిడ్జి వద్దకు రమ్మని చెప్పడం జరిగింది, వెంకటేశ్వర రావు వాళ్లు మిగిలిన డబ్బు తీసుకువస్తే మిగిలిన 5 బిల్లలు ఇస్తాము డబ్బు తీసుకొని రమ్మని చెప్పగా నరేష్ కన్నయ్యకు అదే విషయం చెప్పగా కన్నయ్య, వెంకటేశ్వరరావు, రవి కారులో బాలెంల పై ఓవర్ బ్రిడ్జి వద్దకు వచ్చినారు. దీనిపై సమాచారం తెలుసుకున్న పోలీస్ వారు వారిని పట్టుబడి చేయడం జరిగింది.

నకిలీ బంగారము కేసు ఛేదించిన కేసులో బాగా పని చేసిన .రాజశేఖర్, సూర్యాపేట రూరల్ బాలు నాయక్, సూర్యాపేట్ రూరల్ సూర్యపేట రూరల్ సిబ్బంది అయిన హెడ్ కానిస్టేబుల్ .సుధర్శన్, కానిస్టేబుల్స్ .చైతన్య, .ఉమామహేశ్వర్, హెూమ్ గార్డ్ సాయి శంకర్ లను ఎస్పీ అభినందించారు.

# సింగరేణిలో అప్రెంటిస్‌షిప్ దరఖాస్తుల ఆహ్వానం



**హైదరాబాద్:** ఏడాది పాటు అప్రెంటిస్‌షిప్ చేసేందుకు సుముఖంగా ఉన్నవారి కోసం సింగరేణి సంస్థ శనివారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఆన్‌లైన్ ద్వారా భ్యర్థులు ఈ నెల 25లోగా దరఖాస్తు చేసుకో వాల్సి ఉంటుంది. ఆ ప్రతిని విద్యార్హత, కుల ధ్రువీకరణ, ఆధార్‌కార్డుతో కలిపి సమీపంలోని ఏరియా ఒకేషనల్ ట్రైనింగ్? సెంటర్లలో అందజేయాల్సి ఉయింది. 18 సంవత్సరాలు నిండి 28 ఏళ్లలోపు వారు అర్హులు. రిజర్వేషన్? అభ్యర్థులకు 33 ఏళ్ల లోపు వర్తిస్తుంది.దాదాపు 95 శాతం స్థానికులకే : స్థానికులకు 95 శాతం, స్థానికేతరులకు 5 శాతం రిజర్వేషన్? పద్ధతిన అప్రెంటిస్ చేసే అవకాశాన్ని కల్పించనున్నారు. భద్రాద్రి కొత్త గూడెం, ఖమ్మం, వరంగల్? రూరల్?, వరంగల్? అర్బన్, జనగాం, ములుగు, మహబూబాబాద్?, జయశంకర్? భూపాలపల్లి, పెద్దపల్లి, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ఆదిలాబాద్, నిర్మల్ మంచిర్యాల, అసిఫాబాద్? అభ్యర్థులను స్థానికులుగా మిగిలిన జిల్లాల అభ్యర్థులను స్థానికేతరులుగా గుర్తిస్తారు. అభ్యర్థుల సీనియారిటీ ప్రాతిపదికగా అవకాశాన్నిస్తా రు. ఒకే సంవత్సరం ఉత్తీర్ణులైతే వారి మార్కుల ఆధారంగా సీటు కేటాయిస్తారు.తుది జాబితాను కార్పొరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసే ప్రత్యేక కమిటీ నిరయిస్తుంది.సింగరేణిలో మహిళలకు అవకాశం : మహిళా సాధికారతలో భాగంగా సింగరేణి బొగ్గు గనుల యాజమాన్యం ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళలకు భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పనిచేసే అవకాశం కల్పిస్తోంది. ఈ ఉద్యోగాలకు మహిళలను ఎంపిక చేయడం సింగరేణి చరిత్రలో ఇదే తొలిసారి. సింగరేణి సంస్థలో ప్రస్తుతం జనరల్? అసిస్టెంట్? లేదా బదిలీ వర్కర్?గా పనిచేస్తున్న వారు దీనికి అర్హులు.35 సంవత్సరాలు లోపు వయసు ఉండి కనీసం ఏడో తరగతి పాసైన మహిళా అభ్యర్థులు ఈ ఆపరేటర్? పోస్టుకు దరఖాస్తు చేసుకోవచ్చు అని యాజమాన్యం పేర్కొంది. దరఖాస్తు చేసుకునే మహిళలు శారీరక సామర్థ్యం కలిగి ఉండాలని తెలిపింది. వారికి కనీసం ద్విచక్ర లేదా నాలుగు చక్రాల వాహన డ్రైవింగ్? లైసెన్సు కలిగి ఉండాలని అది ఆగస్టు 2024 కన్నా యాజమాన్యం తెలిపింది.ఎంపిక విధానం : ఈ అర్హతలు కలిగిన మహిళా ఉద్యోగులు వారికి ఇచ్చిన నమూనాతో అప్లికేషన్లను నింపి వాటిని పూర్తి చేసి సంబంధిత శాఖాధిపతి, గని మేనేజర్, జనరల్ మేనేజర్?కు అందించాలని యాజమాన్యం తెలిపింది. వారి దరఖాస్తులు స్వీకరణ పూర్తయిన తర్వాత జనరల్? మేనేజర్? సీపీపీ నేతృత్వంలో ఒక కమిటీని వేస్తారు. వారి ఈ దరఖాస్తులను క్షుణ్నంగా పరిశీలించి కనీస అర్హత కలిగిన మహిళా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆ తర్వాత వారి జాబితాను విడుదల చేస్తారు.

# తెలంగాణలో రెండ్రోజుల పాటు చలిగాలులు - ఎల్లో హెచ్చరికలు జారీ



**హైదరాబాద్:** తెలంగాణలోని ఉత్తర, పశ్చిమ జిల్లాల్లో ఇవాళ, రేపు చలిగాలులు వీచే అవకాశం ఉందని తాజాగా హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉమ్మడి ఆదిలాబాద్?తో పాటు సంగారె డ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో చలి తీవ్రత అధికంగా ఉండే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. ఈ జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసినట్లు వెల్లడించింది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ో?గ్రతలు సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలోకి క్రింది స్థాయి గాలులు ప్రధానంగా ఈశాన్య దిశ నుంచి వీస్తున్నాయని తెలిపింది.ఉమ్మడి ఆదిలాబా ద్?లో గజగజే : రాష్ట్రంలో రాత్రి నుంచి ప్రారంభం అవుతున్న చలి ఉదయం పూట తీవ్ర స్థాయిలో ఉంటోంది. చలి తీవ్రతకు ఇంట్లో నుంచి అడుగు బయట పెట్టాలంటే వణుకు పుడుతోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, నిర్మల్? వంటి జిల్లాలో సాధారణ ఉష్ో?గ్రతలు మరింత కనిష్టానికి పడిపోతున్నాయి.వెచ్చని దుస్తులు ధరించడం : చలిగాలుల ప్రభావం నుంచి తమను తాము కాపాడుకోవడానికి ప్రజలు తగు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ చలి తీవ్రత నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా పిల్లలు, వ ృద్ధులు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారి పట్ల అదనపు శ్రద్ధ వహించాలని చెబుతున్నారు. చలి తీవ్రత పెరిగే క్రమంలో ఉదయం వేళల్లో, రాత్రి సమయాల్లో వెచ్చని దుస్తులు ధరించడం, అవసరమైతే తప్ప బయటకు రాకుండా ఉండటం మంచిదని వైద్యనిపుణులు చెబుతున్నారు. పొగమంచు, చలి కారణంగా వాహనదారులు కూడా రహదారులపై పలు జాగ్రత్తలు పాటించి ప్రయాణించాలని హెచ్చరించారు. ఉదయం చలికాలంలో ప్రమాదాలు జరగడానికి ఎక్కువగా అవకాశాలు ఉంటాయన్నారు.హైదరాబాద్?లో పడిపోతున్న ఉష్ో?గ్రతలు : రోజురోజుకు హైదరాబాద్? నగరంలో చలి తీవ్రత పెరుగుతోంది. చాలా ప్రాంతాల్లో రాత్రి కూడా విజ ృంభిస్తున్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకు జలుబు, దగ్గు, జ్వరం, ముక్కుకారటం లాంటి ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. న్యుమోనియా, ఇన్‌ఫ్లూయెంజా కేసులు కూడా పెరుగుతున్నాయి. ముఖ్యంగా చలికాలంలో సరైన ఆహారపు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా విటమిన్లు, మినరల్స్‌తో వ్యాధి నిరోధక శక్తి పెంపొదించుకోవచ్చునని ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజారావు తెలిపారు.సమతుల ఆహారంతోనే శరీరం వెచ్చగా : చిరుధాన్యాలతో చేసిన ఆహారం తీసుకోవడం వల్ల చలి వాతావరణంలో ఎంతో మేలు చేస్తుంది. జొన్న, రాగి, సామలు, అరికలు, కొర్రలు, సజ్జలు, ఊదలతో చేసిన రొట్టెలు, జావ, సూప్స్, చిరుతిళ్లు శరీరానికి కావాల్సిన మిటమిన్లను పుష్కలంగా అందిస్తాయి. గాలుల తీవ్రత ఎక్కువగా ఉండడానికి అనేక రకాల కారణాలు ఉన్నాయని అందులో ప్రధానమైంది తెలంగాణకు ఉన్న ప్రత్యేకమైన భౌగోళిక పరిస్థితి అని నిపుణులు చెబుతున్నారు.

# ఎన్నికల సమయంలో కేసు నమోదైతే జీవితాంతం స్టేషన్ చుట్టే




ఎన్నికల సమయంలో ఒకసారి కేసు నమోదైతే జీవితాంతం పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగా ల్సి ఉంటుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు. సోమవారం పెన్‌ప హాడ్ మండలంలో ఈ నెల 14న నిర్వహి స్తున్న రెండో విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నియ మావళిపై పోటీ అభ్యర్థు లకు రైతు వేదికలో ఎస్పీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా, శాంతియుత వాతావరణంలో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించా లన్నారు. గ్రామాల్లో అభ్యర్థులు ఎవరి ప్రచారం వారు నిర్వహించుకోవాలని, ఒకరిపై ఒకరు ద్వేషిం చుకోకూడదన్నారు. తమ ప్రచారాన్ని శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. గ్రామాల్లో వాహనాలు, మైక్‌సెట్లు వాడే అభ్యర్థులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, అనుమతులు లేకుండా ప్రచారం నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు.సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలు చేస్తూ వీడియోలు పోస్ట్ చేయకూడదని, అభ్యర్థులు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల లోపు మాత్రమే గ్రామాల్లో ప్రచారం నిర్వహించుకోవాలన్నారు. గ్రామాల్లో గోడ రాతలు, పోస్టర్లు, ప్రభుత్వ కార్యాలయాలపై వేయకూడదని, ప్రైవేట్ భవనాలపై వేసేప్పుడు తప్పనిసరిగా యజమానుల అనుమతి తీసుకుని ప్రచారం చేయాలని సూచించారు. ప్రత్యేకంగా ఓటర్లును ప్రభావితం చేసే ప్రయత్నాలు డబ్బు, మద్యం ప్రలోభాలు, బెదిరింపులు కలిగించడం వంటి చర్యలపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. శాంతిభద్రత విషయంలో ఎంతటి వారినైనా ఎలాంటి రాజీలేదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, తాసీల్దార్ లాలూ నాయక్, ఎంపీడీఓ జానయ్య, సీఐ రాజశేఖర్, ఎస్ఐ కాస్తాల గోపిక ృష?, మండల ప్రత్యేక అధికారి రాములు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సమాజమే మనందరి లక్ష్యం : సీపీ సన్ ప్రీత్ సింగ్



**హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 8:** అవినీతి రహిత సమాజం ఏర్పాటు చేయడం మన అందరి లక్ష్యమని వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. అవినీతి వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని వరంగల్ పోలీస్ కమిషనర్ జండా ఊపి ప్రారంభించారు. హనుమకొండ జూనియర్ కళాశాల నుంచి అశోక సెంటర్ వరకు నిర్వహించిన ఈ అవగాహన ర్యాలీలో విద్యార్థులతో పాటు, స్వచ్ఛంద సంస్థలకు సభ్యులు, ఏసీబీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీపీ సన్‌ప్రీత్‌సింగ్ మాట్లాడుతూ అవినీతిని నిర్మూలించడం ద్వారా దేశాభివృద్ధి జరుగుతుందని, భవిష్యత్తులో అవినీతి నిర్మూలనలో విద్యార్థి, యువత పాత్ర చాలా కీలకమన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే 1064 టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ డీఎస్పీ సాంబయ్య, ఇన్‌స్పెక్టర్ రాజు, ఇతర ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేకు నిరసన సెగ ప్రచారం ఆపేసి మధ్యలోనే వెళ్లిపోయిన వెడ్మ బొజ్జు



**మంచిర్యాల జిల్లా :** పంచాయతీ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన కాంగ్రెస్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకు మరోసారి నిరసన సెగ తగిలింది. నిన్న నిర్మల్ జిల్లా పెంబిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేని ప్రజలు నిలదీయగా.. ఇవాళ మంచిర్యాల జిల్లాలోనూ అదే సీన్ రిపీటయ్యింది.మంచిర్యాల జిల్లా జన్నారం మండలం దేవునిగూడ గ్రామంలో సోమవారం నాడు సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాల్గొన్నారు. ఓట్లు అడుగుతున్న సమయంలో గ్రామంలోని మహిళలు ఆయన్ను ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదని.. ఇప్పుడు మళ్లీ ఓట్ల కోసం ఎలా వచ్చారని నిలదీశారు. ఇలా మహిళలు ఒక్కొక్కరుగా ప్రశ్నలు సంధించడంతో సమాధానం చెప్పలేక.. ప్రచారం మధ్యలోనే ఆపేసి వెడ్మ బొజ్జు అక్కడి నుంచి వెళ్లిపోయారు.శనివారం నిర్మల్ జిల్లాలో.నిర్మల్ జిల్లా పెంబిలో కాంగ్రెస్ మద్దతుతో సర్పంచ్‌గా పోటీచేస్తున్న మల్లపెల్లి సత్యనారాయణస్వామి తరఫున ప్రచారం చేసేందుకు శనివారం ఎమ్మెల్యే బొజ్జు ఎస్సీకాలనీకి వెళ్లారు. ఓట్లు అడుగుతున్న సమయంలో పలువురు ఆయన్ను ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరిచేశారు. 'రెండేండ్ల పాలనలో మాకు ఏం మేలు చేశారు? రుణమాఫీ, రైతు భరోసా పేరిట మోసం చేశారు' అంటూ పలువురు యువకులు, మహిళలు నిలదీశారు. కేవలం ఓట్ల సమయంలోనే వచ్చావని, ఇప్పటివరకు తమ కాలనీకి ఎందుకు రాలేదని విరుచుకుపడ్డారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులోనూ అన్యాయం జరిగిందని మండిపడ్డారు.

# తెలంగాణ అమెరికా తెలుగు సంఘం సేవాడేస్



**హైదరాబాద్:** తెలంగాణ అమెరికా తెలుగు సంఘం () 'సేవాడేస్' పేరుతో పెద్ద ఎత్తున సామాజిక కార్యక్రమాలు నిర్వహించనున్నది. ఈ టీటీఏ సేవాడేస్ 2025 డిసెంబర్ 9 నుంచి డిసెంబర్ 23 వరకు తెలంగాణ జిల్లాల్లో కొనసాగనుననాయి. ఈ నెల 14న గచ్చిబౌలిలో '10కే రన్'తో డ్రగ్స్‌పై భారీ స్థాయిలో అవగాహన కార్యక్రమం జరుగనున్నది. 25న టీటీఏ 10వ వార్షికోత్సవ వేడుకలు చేపడుతారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీటీఏ నాయకులు 'టీటీఏ సేవాడేస్ 2025' వివరాలు ప్రకటించి, కార్యక్రమాల గురించి వివరించారు. సేవాడేస్‌లో భాగంగా ఆరోగ్యం, విద్య, సమాజ అభివృద్ధి, యువత అవగాహనా కార్యక్రమాలు, మాదకద్రవ్యాల నివారణపై చైతన్యం, రక్తదానం, ఆహార పంపిణీ, గిరిజన ప్రాంతాలకు మద్దతు తదితర 40పైగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# వల్లభనేని వంశీకి బిగ్ షాక్



**విజయవాడ, డిసెంబరు 8 :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత వల్లభనేని వంశీమోహన్‌కు బిగ్ షాక్ తగిలింది. వంశీ ప్రధాన అనుచరుడు కొమ్మా కోట్లును విజయవాడ పటమట పోలీసులు (సోమవారం) అదుపులోకి తీసుకున్నారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఏ2గా ఉన్నారు కొమ్మా కోట్లు.గత కొంతకాలంగా ఆయన అజ్ఞాతంలో ఉంటున్నట్లు తెలుస్తోంది. ఎట్టకేలకు కొమ్మా కోట్లును పటమట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, కొమ్మా కోట్లును ఇవాళ అరెస్ట్ చేసినట్లు చూపనున్నారు పోలీసులు. విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించిన అనంతరం కోర్టుకు పోలీసులు తీసుకువచ్చారు. న్యాయాధికారి ముందు కొమ్మా కోట్లును హాజరు పరిచారు పోలీసులు. ఈ సందర్భంగా కొమ్మా కోట్లు మీడియాతో మాట్లాడారు.నేను ఏ తప్పూ చేయలేదు:కొమ్మల కోట్లుసత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో తన ప్రమేయం ఏమీ లేదని కొమ్మా కోట్లు స్పష్టం చేశారు. తాను ఏ తప్పూ చేయలేదని, తన మీద పోలీసులు కేసు నమోదు చేశారని చెప్పుకొచ్చారు. అందువల్లే ఈరోజు పటమట పోలీస్టేషన్‌కు వచ్చి తాను లొంగిపోయానని తెలిపారు. కోర్టులో తనకు న్యాయం జరగుతుందనే నమ్మకం ఉందని కొమ్మా కోట్లు పేర్కొన్నారు.

# ఎన్టీఆర్ సర్కిల్‌కు వాజ్‌పేయి పేరు టీడీపీ అభ్యంతరం




**కృష్ణాజిల్లా, మచిలీపట్నం డిసెంబరు 8 :** మచిలీపట్నంలో ఎన్టీఆర్ సర్కిల్ వివాదాస్పదంగా మారింది. గత రెండు రోజుల క్రితం హౌసింగ్ బోర్డు రింగ్‌కు దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి సర్కిల్ అని నామకరణం చేసి ప్లెక్సీలు ఏర్పాటు చేశారు బీజేపీ నేతలు. సోమవారం అదే రింగ్‌లో వాజ్‌పేయి విగ్రహా శంకుస్థాపనకు సిద్ధమయ్యారు బీజేపీ నేతలు. ఈ క్రమంలోనే వాజ్‌పేయి పేరు పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు తెలుగుదేశం నేతలు.ఈ నేపథ్యంలోనే హౌసింగ్ బోర్డు రింగ్‌లో కూర్చుని నిరసన తెలిపారు అర్బన్ బ్యాంక్ చైర్మన్ దిలీప్ కుమార్. గతంలోనే హౌసింగ్ బోర్డు రింగ్ సెంటర్‌ను ఎన్టీఆర్ సర్కిల్‌గా నామకరణ చేస్తూ మున్సిపాల్టీలో తీర్మానం చేసిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని మున్సిపాల్టీలో తీర్మానం చేసింది అప్పటి పాలకవర్గం. ఎన్టీఆర్ సర్కిల్‌గా ఉన్న ఈ సెంటర్‌ను.. వాజ్‌పేయి సర్కిల్ గా ఎలా పెడతారని ప్రశ్నిస్తున్నారు టీడీపీ నేతలు. వాజ్‌పేయీ సర్కిల్‌గా పెట్టవద్దని తెలుగు తమ్ముళ్ల ఆందోళనకు దిగారు. ఇదే క్రమంలో హౌసింగ్ బోర్డ్ రింగ్‌కు వచ్చి బీజేపీ నేతలు కూడా పోటా పోటీగా నిరసన తెలిపారు. ఇప్పుడు ఈ వివాదం మచిలీపట్నంలో చర్చనీయాంశంగా మారింది.

# ఎమ్మెల్యే మాధవి ప్రోటోకాల్ అంశం ప్రివిలేజ్ కమిటీ ఏం తేల్చిందంటే




**అమరావతి, డిసెంబర్ 8:** అసెంబ్లీ కమిటీ హాల్‌లో ప్రివిలేజ్ కమిటీ (సోమవారం) భేటీ అయ్యింది. ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ పితాని సత్యనారాయణ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి విషయంలో ప్రోటోకాల్ పాటించడంలో నిర్లక్ష్యంపై కమిటీ విచారించింది. రిమ్స్‌లో క్యాథ్లాబ్ ప్రారంభోత్సవ శిలా ఫలకంలో ఎమ్మెల్యే పేరు లేకపోవడంపై చర్చ జరిగింది. ఈ వ్యవహారానికి సంబంధించి అప్పటి మెడికల్ సూపరింటెండెంట్, డీఆర్వోను కమిటీ ప్రశ్నించింది. గత వాయిదాకు ఇరువురు హాజరుకాకపోవటంపై తీవ్రంగా మందలించింది. ప్రభుత్వం మారిందనే స్పృహ లేకుండా పనిచేస్తున్నారా అని కమిటీ మండిపడింది.తీరు మారకుండా ఎమ్మెల్యేల పట్ల అగౌరవంగా ఉంటున్నారని కమిటీకి మాధవీ రెడ్డి ఫిర్యాదు చేశారు. జరిగిన తప్పును అంగీకరించి కమిటీకి నాటి సూపరింటెండెంట్ క్షమాపణలు చెప్పారు. తప్పు పునరావృతం కాకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. అయితే ఈ వ్యవహారంపై పొంతన లేని సమాధానాలు చెప్పిన నాటి డీఆర్వోపై కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మరోసారి విచారణకు రావాలని ఇరువురునీ ఆదేశించింది. అలాగే 2019-24 మధ్య ఎమ్మెల్యేగా తనకు జరిగిన ప్రోటోకాల్ ఉల్లంఘనలపై జోగేశ్వరరావు ఇచ్చిన ఐదు ఫిర్యాదులపైనా కమిటీ చర్చించింది. ఐదు ఫిర్యాదులపై నాటి అసెంబ్లీ సిబ్బంది నోటీసులు కూడా పంపకపోవటంపై కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. నాటి ప్రభుత్వ పెద్దల ఒత్తిడికి తలొగ్గే ప్రోటోకాల్ పాటించలేకపోయామని అధికారులు వివరణ ఇచ్చారు. కమిటీని క్షమాపణలు కోరి, తప్పు పునరావృతం కాకుండా చూసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

# ఏపీలో ఫ్లవర్ ఎక్స్‌పో ఆకట్టుకుంటున్న ప్రత్యేక మొక్కల ప్రదర్శన

**విజయవాడ, డిసెంబరు 8 :** రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఫ్లవర్ ఎక్స్‌పో డిసెంబరు 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఫ్లవర్ ఎక్స్‌పోకు పలు ప్రపంచ దేశాల నుంచి కూడా మొక్కలను తీసుకువచ్చి ప్రదర్శించారు. విజయవాడ వాసులు ఈ ఎక్స్‌పోను సందర్శించి తమకు కావాల్సిన మొక్కలను కొనుగోలు చేశారు. పలువురు అందమైన మొక్కలతో సెలీఫేలు దిగి సందడి చేశారు. నాలుగు రోజుల పాటు నగర వాసులను అలరించింది ఈ ఫ్లవర్ ఫ్లవర్ ఎక్స్‌పో. ఈ ప్రదర్శనలో దేశా, విదేశాలకు చెందిన మొక్కలు ఎంతో స్పెషల్‌గా నిలిచాయి. బోన్సాయ్ మొక్కలు ఈ ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.ఫ్లవర్ ఎక్స్‌పోలో 90 స్టాల్స్ ఏర్పాటు చేశాం: ఉషారాణిఈ మేరకు రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్వాహకులు ఉషారాణి మీడియాతో మాట్లాడారు. సిద్ధార్థ్ హొటల్ మేనేజ్‌మెంట్ ఆవరణలో ఫ్లవర్ ఎక్స్‌పో ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు 90 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. నగరవాసులు భారీ సంఖ్యలో ఫ్లవర్ ఎక్స్‌పోకు వచ్చారని తెలిపారు. మొక్కలు, వాటిని పెంచటానికి అవసరమైన సామగ్రిని కూడా ఇక్కడ అమ్ముతున్నట్లు తెలిపారు.ఫ్లవర్ ఎక్స్‌పో ఇతర దేశాల మొక్కల ప్రదర్శన: రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు పద్మశ్రీఫ్లవర్ ఎక్స్‌పోలో వివిధ రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర దేశాల నుంచి కూడా వచ్చిన మొక్కల ప్రదర్శన జరిగిందని రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు పద్మశ్రీ తెలిపారు. ఈ రోజుతో ఈ ప్రదర్శన ముగుస్తుందని చెప్పుకొచ్చారు. ఫ్లవర్ ఎక్స్‌పోలో నగర వాసులు పలు రకాల మొక్కలు కొనుగోలు చేశారని పేర్కొన్నారు.

# కరెంట్ ఛార్జీలపై సీఎం చంద్రబాబు గుడ్‌న్యూస్



**అమరావతి, డిసెంబర్ 8:** విధ్వంసమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మళ్ళీ గాడిలో పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లా డుతూ. టీడీపీ అనేక విజయాలను చవిచూసిందని.. కానీ 2024 విజయం నమ్మకం, విశ్వాసం మీద వచ్చిందని తెలిపారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్నారు. పరీక్ష రాసినప్పుడు పిల్లలు ఎంత టెన్షన్‌గా ఉంటారో తాము అంతే టెన్షన్‌గా ఉంటామని చెప్పుకొచ్చారు. జీఎస్డీపీ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నామని తెలిపారు.ఈ రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టగలుగుతారా అనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని.. అయితే సిట్యూయేషన్ చూసి పారిపోమని ప్రజలకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. నాడు సూపర్ సిక్స్ తీసుకువచ్చామని... అయితే అభివృద్ధికి నిధులు లేవన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ బాగా తగ్గి అభివృద్ధి లేకుండా పోయిందని వెల్లడించారు. తరువాత అన్ని వ్యవస్థలను గాడిన పెట్టామన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌ను బాగా పెంచామని.. సుపరిపాలనకు టెక్నాలజీని అభివృద్ధి చేశామని అన్నారు. ఆగిపోయిన స్కీంలు అన్నింటినీ తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు.సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో చేపట్టామన్నారు. 18 నెలలుగా ప్రతి గంట, ప్రతి క్షణం కష్టపడ్డామన్నారు. 93 స్కీంలను మరలా రివైవ్ చేసినట్లు తెలిపారు. రూ. 9000 కోట్ల సోలార్ విండ్ రెన్యూవబుల్ ఎనర్జీ కింద నాటి ప్రభుత్వం డబ్బులు పెంచేసిందని విమర్శించారు. కరెంటు చార్జీలు పెంచకుండా వ్యవస్థను నిలబెట్టామన్నారు. కరెంటు చార్జీలు ఈ ఏడాది కూడా పెంచమని. వచ్చే ఏడాది పెంచుకుంటామని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో చాలా చోట్ల గ్రౌండ్ వాటర్ పెంచగలిగామన్నారు. ఏపీ బ్రాండ్ రాష్ట్రంలో పూర్తిగా దెబ్బతిన్నదని.. పరిశ్రమలను వెళ్లగొట్టారని మండిపడ్డారు. విద్యా వ్యవస్థలో ఆంగ్ల మీడియం అని చెప్పి డ్రాపవుట్‌లను పెంచారన్నారు. ఆలిండియా లెవల్‌లో టాప్ ఫైవ్ ఉన్న ఎడ్యుకేషన్ సిస్టంను టాప్ త్రీ లేదా వన్‌కు తీసుకువస్తామని స్పష్టం చేశారు.భూగర్భ జలాలను పెంచడం కూడా చేశామన్నారు. ఇటీవల జరిగిన ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పెట్టుబడుల గురించి అందరికీ తెలిసిందన్నారు. జీఎస్డీపీ, తలసరి ఆదాయం ఎలా పెరిగిందో చూస్తే రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతోందని అర్థమవుతోందన్నారు.ఇలాంటి వారితో రాజకీయం చేయడం తనకు సిగ్గు అనిపిస్తోందన్నారు. సింగయ్య అనే వ్యక్తిని కారు కింద తొక్కిం చేసి ఆయన భార్యతోనే తమపై ఆరోపణలు చేయిస్తూ మీడియా సమావేశం పెట్టించారని సీఎం చంద్రబాబు వివరించారు. హైదరాబాద్ నుంచి మద్యం సేవిస్తూ వచ్చి ప్రమాదంలో పాస్టర్ మరణిస్తే.. ఆ ఘటనను కూడా హత్య కింద చిత్రీకరించే ప్రయత్నం చేశారని ఆయన గుర్తు చేశారు. ఇలా ప్రతీ అంశంలోనూ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారంటూ వైసీపీ అగ్రనేతల వైఖరిపై సీఎం చంద్రబాబు నిప్పులు చెరిగారు.నెల్లూరు ఒకప్పుడు ప్రశాంతమైన నగరమని.. కానీ ప్రస్తుతం ఆ నగరంలో లేడీ డాన్‌లు తయారయ్యారని విమర్శించారు. వారు హత్యలు చేస్తున్నారు.. గంజాయి డాన్‌లుగా మారారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎలాంటి సమస్య ఉండేది కాదని.. ప్రజలకు ఈ విషయాలన్నీ తెలియాలనే ఉద్దేశంతో అన్నీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర విభజన తరువాత టీడీపీ అయిదేళ్ళు అధికారంలో ఉందన్నారు. ఇక్కడ సరాసరి జీఎస్టీ 13.5 శాతం సాధించామని. కేంద్ర జీఎస్డీపీ కన్నా ఎక్కువ సాధించామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక 12.02 శాతం వృద్ధి సాధించామని. ఆల్ ఇండియా లెవల్‌లో 9.8 శాతంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.కాగా.. 2025-26 తొలి అర్థ సంవత్సరం (ఏప్రిల్ నుంచి సెప్టెంబర్)... అలాగే 2వ త్రైమాసికం (జూలై నుంచి సెప్టెంబర్) ఫలితాలను సీఎం విడుదల చేశారు. స్థిర ధరల వద్ద నమోదైన ఆర్థిక వృద్ధి, రాష్ట్ర స్థూల ఉత్పత్తి, గ్రాస్ వాల్యూ అడిషన్, వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలు నమోదు చేసిన వృద్ధి గణాంకాలు ముఖ్యమంత్రి విడుదల చేశారు.

# సొంత ఇలాకాలో జగన్‌కు గట్టి ఎదురుదెబ్బ



**కడప, డిసెంబర్ 8:** ఏపీలో అధికారం కోల్పోయినప్పటి నుంచి వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. కేవలం 11 సీట్లతో ఘోర ఓటమిని చవిచూసిన జగన్‌కు.. పార్టీ నేతలు కూడా కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత ముఖ్య నేతల నుంచి కిందస్థాయి శ్రేణులు అందరూ కూడా పార్టీని వీడుతున్నారు. ఓటమి మొదలు జగన్‌కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. తాజాగా సొంత ఇలాకాలో జగన్‌కు ఆ పార్టీ నేతలు భారీ షాక్ ఇచ్చారు. పులివెందులలో వైసీపీ నుంచి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి.వేంపల్లి పట్టణంలో పలువురు నేతలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. (సోమవారం) పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి సమక్షంలో కొంతమంది వైసీపీ శ్రేణులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ బీటెక్ రవి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యం కారణంగా ఆగిపోయిన పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. చంద్రబాబు నాయుడు పాలన చూసి పులివెందుల వైసీపీ నేతలు పార్టీలో చేరుతున్నారని బీటెక్ రవి వెల్లడించారు.

# వర్సిటీలో విద్యార్థినిపై లైంగిక దాడి కేసులో ఎవరిని ఉపేక్షించం



**తిరుపతి :** తిరుపతి సంస్కృత వర్సిటీలో విద్యార్థిని పై లైంగిక దాడి పట్ల ఏపీ హెూం మంత్రి వంగలపుడి అనిత( స్పందించారు. బాధిత విద్యార్థికి న్యాయం చేస్తామని, కేసులో ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. మహిళల రక్షణే తమ ప్రథమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను తిరుపతి ఎస్పీ, పోలీసు ఉన్నతాధికారుల నుంచి అడిగి తెలుసుకున్నానని, బాధితురాలి నుంచి పోలీసులు వెంటనే ఫిర్యాదు తీసుకున్నారని వెల్లడించారు. కేసును తిరుపతి ఎస్పీ వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారని వివరించారు. పూర్తిస్థాయి విచారణ కోసం పోలీసుల బృందం ఒడిశాకు వెళ్లిందని తెలిపారు.తిరుపతి నేషనల్ సంస్కృత యూనివర్సిటీలో ఒడిశాకు చెందిన యువతి బీఎడ్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఆ యువతిపై అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మణ్ కుమార్ (లైంగికంగా వేధింపులకు గురి చేసి, శారీరక సంబంధం పెట్టుకుని గర్భవతిని చేశాడు. లక్ష్మణ్ కుమార్ లైంగిక దాడికి పాల్పడ గా ఆ దృశ్యాలను మరో అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్ రెడ్డి మొబైల్ ఫోన్లో చిత్రీకరించాడు.ఆ తర్వాత ఇద్దరూ ఆ విద్యార్థినిని బ్లాక్ మెయిల్ చేయగా.. వేధింపులు తాళలేక బాధిత విద్యార్థిని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కృష?మూర్తికి ఫిర్యాదు చేయడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. వీసీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టి ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్ల సెల్‌ఫోన్లను సీజ్ చేశారు . ఈ ఘటన జరిగిన తర్వాత బాధితు రాలు ఒడిషాకు వెళ్లిపోగా ప్రభుత్వం అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మన్‌కుమార్‌ను విధుల నుంచి తొలగించింది.

# ఏకంగా హవాలా డబ్బునే ఎత్తుకెళ్లిన దుండగులు




**శ్రీ సత్య సాయి జిల్లా, డిసెంబర్ 8:** సూరత్ నుంచి బెంగుళూరు తరలిస్తున్న హవాలా డబ్బునే ఎత్తుకెళ్లిపోయారు దుండగులు. జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. సూరత్ నుంచి ఇద్దరు వ్యక్తులు నాలుగు కోట్ల 20 లక్షల రూపాయలను బెంగళూరుకు తరలిస్తున్నారు. అయితే హవాలా డబ్బు తరలిస్తున్న ఇన్నోవా కారును దుండగులు అడ్డగించారు. డబ్బును తరలిస్తున్న కారును.. మరో నాలుగు కార్లతో వెంబడించిన దుండగులు.. పెనుకొండ దగ్గర కారును అడ్డగించారు. ఆపై కారుతో సహా సూరత్ నుంచి వచ్చిన వ్యక్తులను కిడ్నాప్ చేశారు.అనంతరం ఓ చోట కారు ఆపి మూడు కోట్ల రూపాయలు దుండగులు ఎత్తుకెళ్లారు. అయితే కారు సీటు కింద ప్రత్యేక అరలలో ఉన్న కోటి 20 లక్షల రూపాయలను తీసుకెళ్లటం కుదరక అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా.. బెంగళూరు జాతీయ రహదారిపై హవాలా డబ్బు తరలిస్తున్న కారును దుండగులు అడ్డగించిన దృశ్యాలు వెనుక వస్తున్న కారు డాష్ కెమెరాలో రికార్డు అయ్యాయి. ఈ క్రమంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన కారు యజమాని ఈ విషయాన్ని పెనుకొండ దగ్గర చెక్‌పోస్ట్‌లో ఓసీఐకు తెలియజేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇచ్చిన సమాచారంతో గాలిస్తుండగా... సూరత్ నుంచి డబ్బు తరలిస్తున్న ఇన్నోవా కారు పోలీసుల కంటబడింది. వెంటనే వారిని పట్టుకుని నిలదీశారు. అసలు విషయాన్ని సూరత్ నుంచి వచ్చిన వ్యక్తులు.. పోలీసులకు తెలిపారు.తమను నాలుగు కార్లలో వచ్చిన కొంతమంది దుండగులు కిడ్నాప్ చేసి... మూడు కోట్లు ఎత్తుకెళ్లినట్లు చెప్పారు. అయితే కారు సీటు కింద హవాలా డబ్బు తరలించేందుకు ప్రత్యేక అరలు ఏర్పాట్లు చేసుకున్న దృశ్యాలు చూసి పోలీసులు షాక్ అయ్యారు. ఆపై ప్రత్యేక అరలో దాచిన కోటి 20 లక్షల రూపాయలను పెనుకొండ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మూడు కోట్లతో నాలుగు కార్లలో పరారైన దుండగుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# ఇసుక స్కాం కేసు సుప్రీంలో కీలక పరిణామం



**న్యూఢిల్లీ, డిసెంబర్ 8:** మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో జరిగిన ఇసుక కుంభకోణం కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎన్జీటీ విధించిన రూ.18 కోట్ల జరిమానాపై జేపీ వెంచర్స్ ఈరోజు (సోమవారం) సుప్రీంలో ఐఏ దాఖలు చేసింది. ఎన్జీటీ విధించిన జరిమానాను తాము చెల్లించాల్సిన అవసరం లేదంటూ సుప్రీంలో జేపీ వెంచర్స్ వాదనలు వినిపించింది. ఇసుక తవ్వకాలకు పర్యావరణ అనుమతులు తీసుకున్నది ప్రభుత్వమే కాబట్టి తాము జరిమానా ఎందుకు చెల్లించాలని వాదించింది.కాగా.. చిత్తూరు జిల్లాలోని ఆరణీయార్ నదీ పరీవాహక ప్రాంతాల్లో బి-2 కేటగిరీలో 18 రీచ్‌లలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపినందుకు జేపీ వెంచర్స్‌కు ఎన్జీటీ రూ.18కోట్లు జరిమానా విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎన్జీటీ తీర్పుపై సుప్రీంను జేపీ వెంచర్స్ ఆశ్రయించింది. ఎన్జీటీ విధించిన జరిమానాను సుప్రీంకోర్టులో డిపాజిట్ చేయాలని జేపీ వెంచర్స్‌కు ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అయితే సుప్రీం ఆదేశాలలో సవరణ కోరుతూ తాజాగా జేపీ వెంచర్స్ ఐఏను దాఖలు చేసింది.ఈసీలు ప్రభుత్వమే తీసుకుందని, తాము తవ్వకాలు మాత్రమే చేపట్టినందున జరిమానా ప్రభుత్వమే చెల్లించాలని జేపీ వెంచర్స్ సుప్రీంకు తెలియజేసింది. ఇప్పటి వరకూ ఈ వాదనను ఎక్కడా వినిపించకుండా కొత్తగా తెరపైకి జేపీ వెంచర్స్ తీసుకొచ్చింది. జేపీ వెంచర్స్ వాదనలకు సమాధానం ఇవ్వాలని ఏపీ ప్రభుత్వానికి సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# ఇండిగో సంక్షోభం వెనక కుట్ర కోణం ఉందా ?

ఇండిగో విమానయాన సంక్షోభం మనకు ఓ గుణపాఠం కావాలి. దేశీయ విమానయాన రంగాన్ని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఇప్పుడు గుర్తుకు తెచ్చుకోవాలి. అలాగే 140కోట్లమంది ఉన్న మనదేశంలో రవాణారంగం అంతగా అభివృద్ధి చెందలేదు. విమానయానరంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కోవడానికి ప్రభుత్వ విధానాలు. ఇంధన ధరలే కారణం. ఎంతోమందికి ఉపాధి కల్పించే ఈ రంగం పట్ల గత దశాబ్దాలంగా పెద్దగా విస్తరణ ప్రయత్నాలు సాగడం లేదు. ప్రైవేట్ విమానరంగాలను ఇప్పటి నుంచయినా ప్రోత్సహించాల్సి ఉంది. ఎంతగా అంటే చౌకవిమానాలు అందుబాటులోకి వచ్చేందగా చూడాలి. ఇకపోతే ఇండిగో సంక్షోభం వెనక ఏదైనా కుట్ర దాగివుందా అన్న కోణంలో దర్యాప్తు చేయాలి. ఎందుకంటే దేశీయంగా విమానయాన సంస్థలు తక్కువగా ఉన్న సమయంలో ఇండిగో ఎందుకిలా చేసిందన్న అనుమానాలు వస్తున్నాయి. కింగ్‌ఫిషర్ తదితర సంస్థలు మూతపడ్డ తరవాత పైలెట్లు, విమానరంగ సిబ్బంది అనేకమంది ఉద్యోగాల కోసం చూస్తున్నారు. ఉద్యోగుల కొరత లేదు. అలాగే ప్రయాణికుల కొరత లేదు. అయితే ఇండిగో మోనోపలీ కొనసాగుతున్నా..ఎందుకు సంక్షోభంలోకి నెట్టిందన్న అనుమానాలు వస్తున్నాయి. విమానాలకు బాంబు బెదరింపులు, ఇండిగో సంక్షోభం వంటివన్నీ వరుసగా సాగుతున్న తీరు అనుమానాలను బలపడేలా చేస్తున్నాయి. దీనివెనక ఏదైనా విదేశీ హస్తం ఉందా అన్నది కూడా చూడాలి. వరుస ఘటనలు అనుమానాలు కలిగిస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ తరవాత ఘటనలు చూస్తుంటే అనేక అనుమానాలు వస్తున్నాయి. దీనిపై కేంద్రం ఈ కోణంలో దర్యాప్తును చేపట్టాలి. అలాగే తక్షణం సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. పెద్ద ఎత్తున ఈ రంగంలో శిక్షణ సంస్థలను ప్రారంభించి పదుల సంఖలో విమానయాన సంస్థలను ప్రోత్సహించాలి. దేశీయంగా విమాన రంగాన్ని బలోపేతం చేయాలి. లేకుంటే ఇప్పుడునట్లుగానే సాగితే ఇంతకుమించి రేపు సంక్షోభం రావచ్చు. ప్రజలు ఇప్పుడు విమాన ప్రయాణపై పెద్ద ఎత్తున ఆధారపడు తున్నారు. దేశంలో ప్రయాణానికి, విదేవాలకు వెళ్లడానికి పెద్ద ఎత్తున విమానాలపై ఆధారపడుతున్నారు. ఈ క్రమంలో ఒక్క ఇండిగో సంక్షోభంతోనే ఎంతమంది వెతలు పడ్డారో చూస్తున్నాం. ఎయిర్ ఇండియా టాటాల చేతికి వెళ్లినా పూర్తిస్తాయిలో తన ఆధిపత్యం కొనసాగించడం లేదు. యూరప్ దేశాలతో పోల్చుకుంటే మనదేశంలో విమానాశ్రయాలు, విమానాల సంఖ్య చాలా తక్కువ. బుల్లెట్, ట్రైన్లు, వందేభారత్‌లు ఎన్ని వచ్చినా మన జనాభాకు పెద్ద ఎత్తున విమానాలు రావాల్సిందే. దీశీయంగా విమానాల రాకపోకలకు చాలా డిమాండ్ ఉంది. అలాగే విమానాశ్రయాల విస్తరణ కూడా జరగాల్సి ఉంది. హైదరాబాదం శంషాబాద్ విమనాశ్రయం తీసుకుంటే ఎప్పుడూ కిటకిటలాడుతోంది. బేగంపేట విమానాశ్రయాన్ని కూడా తిరిగి సామాన్య విమానాలకు అందుబాటు లోకి తీసుకుని రావాలి. శంషాబాద్‌పై ఒత్తిడి తగ్గించాలంటే లోకల్ విమానాలకు అనగుణంగా బేగంపేటను పునరుద్దరించాల్సి ఉంది. గత కొద్దిరోజుల నుంచి దేశ విమాన ప్రయాణీకులను ఇండిగో సంక్షోభం కలవర పెడుతోంది. నిత్యం వందల సంఖ్యలో ఇండిగో విమాన సర్వీసులు రద్దవుతున్నాయి. ప్రయాణీకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు అన్ని విమాన సంస్థలు టికెట్ ధరల్ని భారీగా పెంచేస్తున్నాయి. టికెట్ ధరలు ప్రయాణీకుల పాలిట శాపంగా మారిపోయాయి. హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లడానికి ఏకంగా 40 వేల రూపాలయు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఇండిగో సంక్షోభంపై విచారణ జరపటానికి భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేంద్రం ప్రస్తుతం సంక్షోభ నివరణకు చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఇపస్పుడ విచారణ అవసరం లేదని తెలిపింది. ఇండిగో సంక్షోభంపై కేంద్రం సరైన దిశలోనే చర్యలు చేపడుతోందని తెలిపింది. ప్రస్తుతం తాము ఎలాంటి చర్యలు తీసుకోదల చుకోలేదని స్పష్టం చేసింది. ఇండిగో సంక్షోభం తీవ్రమైన సమస్యే కానీ కేంద్రం చర్యలు సరైన దిశలోనే ఉన్నాయని అంది. అయితే ఆదివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా ఏకంగా 650 ఇండిగో విమాన సర్వీసులు రద్దయ్యాయి. అందులో శంషాబాద్ నుంచి 115 సర్వీసులు, బెంగళూరు నుంచి 150, ఢిల్లీ నుంచి 108 సర్వీసులు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఇండిగో ఓ కీలక ప్రకటన చేసింది. బుధవారం నాటికి దాదాపు అన్ని




సర్వీసులను పునరుద్ధ రిస్తామని ప్రకటించింది. రద్దయిన ఇండిగో విమాన సర్వీసులకు సంబంధించిన రీఫండ్‌ను ఎప్పటికప్పుడు సంస్థ చెల్లిస్తోంది. ఆదివారం ఉదయానికల్లా 610 కోట్ల రూపాయలు రీఫండ్ చేసినట్లు ఇండిగో సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. దేశంలోని కీలక రంగాల్లో ప్రభుత్వ ఆధిపత్యం ఉండి తీరాలని ప్రైవేట్ వాళ్ల పెత్తనానికి వదిలేస్తే తాజాగా నెలకొన్న విమానయాన రంగం ఎలా కకావికలం అయ్యిందో దేశం అంతా చూస్తున్నది. ఇది కచ్చితంగా పాలకవర్గ విధానాల వల్ల వచ్చిన సంక్షోభమని లెఫ్ట్ నేతలు విమర్శిస్తున్నారు. కేంద్రం 2 ఏళ్ల క్రితమే పైలట్‌లు ఎలా ఉండాలో నిబంధనలు జారీచేసింది. అయితే ఇండిగో వాటిని అమలు చేయడంలేదు. అయినా ఇండిగో తగిన రీతిలో స్పందించక పోవడం వెనుక ఈ విమానయాన సంస్థ ఎవరితో అయినా కుమ్మక్కయిందా అన్న అనుమానాలు ఉన్నాయి. ఇదే అదునుగా మరో ఎయిర్‌లైన్స్ టాటా ఎయిర్ ఇండియా ప్రస్తుతం రూ.10వేలున్న టికెట్‌ను రూ.లక్ష చేసి వ్యాపారం చేసుకోవడం చూస్తే ప్రైవేట్ ఆధిపత్యం ఎంత ప్రమాదమో స్పష్టమౌతుఏం దన్నారు. అందువల్ల దీనిని కేంద్రం సవాల్‌గా తీసుకోవాలి. మరిన్ని ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించాలి. అలాగే ఆయా సంస్థలకు రాయితీలు ప్రకటించాలి. విమాన ఇంధన ధరలను తగ్గించాలి. ఇలా చేయడం వల్ల ప్రజలకు ఉపయోగ పడడమే గాకుండా పెద్ద ఎత్తున నిరుద్యోగ సమస్య తీరగలదు. లేకుంటే మరిన్న సంక్షోభా లను చవిచూడాల్సి ఉంటుంది. అవికూడా తట్టుకోలేనంతగా ఉండవచ్చు. ప్రభుత్వరంగం కూడా బలోపేతం కావాలి.

## ఇండిగో సంక్షోభంతో సంస్థ షేర్లు పతనం




### • 7శాతం నష్టపోయిన సంస్థ షేర్లు

**న్యూఢిల్లీ,డిసెంబర్8:** దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కొనసాగు తోంది. వరుసగా ఏడోరోజైన సోమవారం కూడా ఢిల్లీ, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, ముంబై సహా దేశ వ్యాప్తంగా 400కిపైగా విమానాలు రద్దయ్యాయి. దీంతో వేలాది మంది ప్రయాణికులకు అవస్థలు తప్పలేదు. ఇక ఈ సంక్షోభం వేళ ఇండిగో షేర్లు భారీగా పడిపోయాయి. ఇండిగో మాతృసంస్థ అయిన ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేర్ ధర సోమవారం భారీగా పడిపోయింది. సోమవారం ట్రేడింగ్ ప్రారంభంలో ఏకంగా 7 శాతం పతనమైంది. ఆ తర్వాత కొద్దిగా కోలుకొంది. ఉదయం 10 గంటల సమయంలో షేర్లు రూ.5,160 వద్ద, 3.92 శాతం (రూ.210.50) నష్టంతో ట్రేడవుతున్నాయి. ఇక గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో ఈ షేర్ల విలువ 9 శాతానికి పైగా విలువ కోల్పోయిన విషయం తెలిసిందే.రోజుకు సుమారు 2,300 విమానాలు ఇండిగో ఎయిర్‌లైన్స్ నడుపుతున్నది. దీంతో దేశీయ విమానయాన మార్కెట్‌లో దాదాపు 65 శాతం ఆ సంస్థ ఆధీనంలో ఉన్నది. ఈ నేపథ్యంలో విమాన ప్రయాణికులు ఇండిగోపైనే ఎక్కువగా ఆధారపడ్డారు. అయితే ప్రభుత్వ మార్గదర్శకాల నేపథ్యంలో పైలట్ల కొరత ఎదురైంది. దీంతో డిసెంబర్ 2 నుంచి రోజుకు వేల సంఖ్యలో విమాన సర్వీసులను ఇండిగో రద్దు చేసింది. ఈ నేపథ్యంలో లక్షలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ దర్యాప్తునకు ఆదేశించింది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలతో ఇండిగో ఎయిర్‌లైన్స్ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. విమాన సర్వీసుల పునరుద్ధరణను వేగవంతం చేసింది. శనివారం 1,500, ఆదివారం 1,650 విమానాలు నడిపింది. 138 గమ్యస్థానాలలో 135కి కనెక్టివిటీని పునరుద్ధరించింది. అలాగే ప్రయాణికులకు రూ.610 కోట్ల భారీ మొత్తాన్ని తిరిగి చెల్లించింది. ప్రభావిత ప్రయాణికులకు సుమారు 3,000 సామగ్రిని ఇండిగో తిరిగి ఇచ్చినట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది. కొన్ని రోజులుగా ఇండిగో సంస్థ నడిపే విమానాలు రద్దు కావడం దేశవ్యాప్తంగా తీవ్ర గందరగోళానికి కారణమవుతోంది. గత కొన్ని రోజుల్లో ఇండిగోకు చెందిన వందల కొద్దీ విమాన సర్వీసులు రద్దయ్యాయి. డీజీసీఏ నూతన ఎఫ్‌డీటీఎల్ నిబంధనలకు అనుగుణంగా సిద్ధం కావడంలో ఇండిగో వైఫల్యం చెందడంతో ఆ సంస్థ విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఆ ప్రభావం ఆ కంపెనీ షేర్లపై కూడా స్పష్టంగా కనబడుతోంది. ఇండిగో మాతృసంస్థ అయిన ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ షేర్లు స్టాక్ మార్కెట్‌లో భారీగా పతనమవుతున్నాయి. గత ఐదు సెషన్లలో ఇండిగో సంస్థ షేర్లు 9 శాతానికి పైగా పతనమయ్యాయి. సోమవారం ఉదయం ఏకంగా 7 శాతానికి పైగా పడిపోయాయి. ప్రస్తుతం మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ సంస్థ షేర్లు 7.68 శాతం నష్టంలో ఉన్నాయి. దీంతో ఆ సంస్థలో పెట్టుబడి పెట్టిన వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సోమవారం నుంచి ఇండిగో కార్యకలపాలు సాధారణ స్థితికి చేరుకున్నాయి. సోమవారం ఇండిగో సంస్థ 1, 650 విమాన సర్వీసులను అందిస్తో ంది. కాగా, గత కొన్ని రోజుల్లో రద్దైన, తీవ్రంగా ఆలస్యమైన విమానాలకు సంబంధించి రిఫండ్ల రూపంలో రూ.610 కోట్లను ఇండిగో విడుదల చేసింది. అలాగే మూడు వేల బ్యాగేజీలను కూడా ప్రయాణికులకు అప్పగించిందని ప్రభుత్వం వెల్లడించింది.

## 'ఇండిగో' సంక్షోభం నేపథ్యం

### టిక్కెట్ ధరలపై కేంద్రం అజమాయిషీ

### అమల్లోకి తీసుకు వచ్చినట్లు ఎయిర్ ఇండియా ప్రకటన

**న్యూఢిల్లీ,డిసెంబర్8:** 'ఇండిగో' సంక్షోభం నేపథ్యంలో ధరలను అదుపు చేసేందుకు ప్రభుత్వం ప్రకటించిన టికెట్ రేట్ల పరిమితిని ఎయిర్ ఇండియా సోమవారం నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. ఇది ఎకానమీ క్లాస్ టికెట్లకు వర్తిస్తుందని ఆ సంస్థ పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. డిసెంబర్ 6వ తేదీన పౌర విమానయాన మంత్రిత్వశాఖ జారీ చేసిన మార్గదర్శకాలను అమలుచేసే క్రమంలో ఎకానమీ క్లాస్ టికెట్ల బేస్ ధరల పరిమితిని అమలుచేస్తున్నాం. మా రిజర్వేషన్ వ్యవస్థలో కొత్త ధరలు అమల్లోకి తీసుకొచ్చాం. ధర పరిమితి అమలును ఎయిర్ ఇండియా కొనసాగిస్తుంది. వచ్చే మరికొన్ని గంటల్లో ఇది పూర్తిగా ప్రభావం చూపిస్తుంది. ఇక థర్డ్‌పార్టీ బుకింగ్స్ వ్యవస్థల్లో ఇబ్బందులు లేకుండా స్థిరంగా కొనసాగించేందుకు దీనిని దశల వారీగా అమలుచేయాల్సి ఉంటుంది. ఈ మార్పులు జరుగుతున్న సమయంలో ఎవరైనా ఎయిర్‌ఇండియా ఎకానమీ క్లాస్ టికెట్లను నిర్ధారించిన బేస్ ధరల కంటే ఎక్కువకు బుకింగ్ చేసుకొంటే.. ఆ వ్యత్యాసం మొత్తం రిఫండ్ చేస్తాం అని ఎక్స్‌లో పెట్టిన పోస్టులో వెల్లడించింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) జారీ చేసిన ఎఫ్‌డీటీఎల్ నిబంధన అమల్లో ఇండిగో విఫలమైంది. దీంతో వందల సంఖ్యలో విమానాలు రద్దు చేయడంతో ఎయిర్ పోర్టుల్లో భారీ సంఖ్యలో ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో తీవ్ర సంక్షోభం నెలకొన్న విషయం తెలిసిందే. గత ఆరు రోజులుగా ఈ సంస్థకు చెందిన వందలాది విమానాలు రద్దు, ఆలస్యం అవుతున్నాయి. ఏడో రోజైన సోమవారం ఉదయం కూడా 400 విమానాలు రద్దయ్యాయి. ఇండిగో సంక్షోభం దేశీయ విమాన ప్రయాణ




ఛార్జీలపై ప్రభావం పడింది. పలు ఎయిర్‌లైన్స్ టికెట్ రేట్లను భారీగా పెంచిన విషయం తెలిసిందే. దీంతో రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం టికెట్ ధరలపై పరిమితి విధించింది. ఈ మేరకు ఈనెల 6వ తేదీన మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే.ఈ ఆదేశాలకు అనుగుణంగా దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఎయిర్ ఇండియా (ంతిస ఎనిటతిజీ) చర్యలు చేపట్టింది. టికెట్ రేట్లపై కేంద్రం విధించిన పరిమితిని నేటి నుంచి అమల్లోకి తెచ్చింది. ఈ పరిమితి ఎకానమీ క్లాస్ టికెట్లకు వర్తిస్తుందని తెలిపింది. ఈ మేరకు ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఎయిర్ ఇండియా 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. ఈ మార్పుల వేళ ఎవరైనా ఎయిర్ ఇండియా ఎకానమీ క్లాస్ టికెట్లను నిర్ధరించిన బేస్ ధరల కంటే ఎక్కువకు బుకింగ్ చేసుకొంటే.. ఆ వ్యత్యాసం మొత్తం రిఫండ్ చేస్తామని స్పష్టం చేసింది. ఇండిగో విమాన సర్వీసుల సంక్షోభం దృష్ట్యా డిసెంబర్ 6న విమాన టికెట్ల ధరలను పౌర విమానయాన శాఖ క్రమబద్ధీ కరించింది. ఈమేరకు ఆయా ఎయిర్‌లైన్స్‌కు మార్గదర్శకాలు జారీ చేసింది. దీనికి అనుగుణంగా ఎయిర్ ఇండియా తాజాగా చర్యలు చేపట్టింది.




## కొనసాగుతున్న బాంబు హెచ్చరికలు

### శంషాబాద్ వచ్చే విమానాలకు వరుస బెదరింపులు

**హైదరాబాద్,డిసెంబర్8:** హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చే విమానాలకు బాంబు బెదిరింపుల పరంపర కొనసాగుతున్నది. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌కు వస్తున్న రెండు విమానాలకు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మరో మూడు విమానాలకు బెరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో ఎయిర్‌పోర్ట్ సిబ్బంది, పోలీసులు అలర్ట్ అయ్యారు. తనిఖీలు చేపట్టారు. సోమవారం ఉదయం కేరళలోని కన్నూర్ నుంచి వచ్చిన ఇండిగో ఎయిర్ లైన్స్, ఫ్రాంక్‌ఫర్ట్-హైదరాబాద్ లుఫ్తాన్సా ఎయిర్ లైన్స్, లండన్-హైదరాబాద్ బ్రిటిష్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి.

## కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం

### దేశవ్యాప్తంగా వందలాది విమానాల రద్దు

### విమానాశ్రయాల్లో ప్రయాణికుల పడిగాపులు

**న్యూఢిల్లీ,డిసెంబర్8:** దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కొనసాగుతోంది. వరుసగా ఏడో రోజు సోమవారం కూడా దేశవ్యాప్తంగా వందలాది విమానాలు రద్దయ్యాయి. ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతా, జైపూర్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో విమానాలు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ పోర్టుల్లో పడిగాపులు పడుతున్నారు. సోమవారం ఉదయం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్టులో మొత్తం 134 విమానాలు రద్దయ్యాయి. అందులో 75 డిపార్చర్స్ కాగా, 59 అరైవల్స్ ఉన్నాయి. బెంగళూరులోని కంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో 127 (65 అరైవల్స్, 62 డిపార్చర్స్), హైదరాబాద్‌లో 77 (38 అరైవల్స్, 39 డిపార్చర్స్), చెన్నైలో 71, అహ్మదాబాద్‌లో 20, వైజాగ్‌లో ఏడు, ముంబై, కోల్‌కతా, శ్రీనగర్‌లోనూ పదుల సంఖ్యలో విమానాలు రద్దయ్యాయి. మొత్తంగా సోమవారం ఉదయం 9:30 గంటల సమయానికి దేశ వ్యాప్తంగా 360 ఇండిగో విమానాలు రద్దు అయ్యాయి. ఆదివారం ఏకంగా 650 విమానాలు రద్దు చేయగా, మొత్తం 2,300 విమానాలకు 1,650 నడిపినట్లు ఆ ఇండిగో ఒక ప్రకటనలో తెలిపింది. డిసెంబర్ 10వ తేదీ నాటికి రాకపోకలను స్థిరీకరిస్తామని పేర్కొంది. మరోవైపు రోజూ వందలాది విమానాల రద్దు, ఆలస్యంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. వేలాది మంది ఎయిర్‌పోర్టుల్లో పడిగాపులు కాయడం కన్పించింది.

TO-DAY TELANGANA Telugu News Paper
ఈరోజు తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# నేటి నుంచే భారత్, దక్షిణాఫ్రికా టీ20 సిరీస్




## తొలి టీ20 మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి
## శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్యా రీఎంట్రీ..
## కుల్దీప్ యాదవ్‌పై వేటు పడే అవకాశం?

దక్షిణాఫ్రికా టీమ్ ప్రస్తుతం భారత పర్యటనలో ఉంది. టెస్టు సిరీస్‌ను దక్షిణాఫ్రికా క్లీన్ స్వీప్ చేసుకోగా వన్డే సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంది. ఇక 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ మంగళవారం, డిసెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. ఇందునలో ఎవరు విన్ అవుతారోనని క్రికెట్ ఫ్యాన్స్ అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో బ్యాటింగ్ చేస్తుండగా శుభ్‌మన్ గిల్ గాయపడ్డాడు. కేవలం మూడు బంతులు మాత్రమే ఎదుర్కొన్న గిల్ కి మెడ పట్టేయడంతో.. అతడు మైదానాన్ని వీడాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో గిల్ బ్యాటింగ్‌కు దిగలేదు. ఈ క్రమంలో రెండో టెస్టుతో పాటు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు దూరం అయ్యాడు. అయితే ఇప్పుడు పూర్తి ఫిట్‌నెస్ సాధించడంతో టీ20 సిరీస్‌కు ఎంపిక అయ్యాడు. ఇప్పటి వరకు భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య 31 టీ20 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో భారత్ 18 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా.. 12 మ్యాచ్‌ల్లో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. మరో మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. ఇక స్వదేశంలో భారత్ 5 మ్యాచ్‌ల్లో గెలవగా.. దక్షిణాఫ్రికా 4 మ్యాచ్‌ల్లో గెలిచింది. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ ముందు జరుగుతున్న ఈ సిరీస్ ఇరు జట్లకు కీలకంగా మారింది. టీ20ల్లో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా.. అదే దూకుడు కనబర్చాలని భావిస్తుండగా.. డిఫెండింగ్ ఛాంపియన్‌కు దిమ్మతిరిగే షాకివ్వాలని సౌతాఫ్రికా పట్టుదలతో ఉంది. దాంతో ఈ తొలి టీ20 మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గాయాలతో భారత జట్టుకు దూరమైన టీమిండియా వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా రీఎంట్రీ ఇచ్చారు. కటక్ టీ20తో మైదానంలోకి అడుగుపెట్టనున్నారు. ఈ ఇద్దరి రాకతో టీమిండియా బలం పెరగ్గా.. టీమ్ కాంబినేషన్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.మెడ నొప్పితో సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌తో పాటు టీ20 సిరీస్‌కు దూరమైన శుభ్‌మన్ గిల్.. అభిషేక్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేసే అవకాశం ఉంది. దేశవాళీ క్రికెట్ టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ప్రస్తుతం అతను సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. సూర్యకుమార్ యాదవ్ మూడో స్థానంలో ఆడనుండగా.. హైదరాబాద్ స్టార్ తిలక్ వర్మ నాలుగో స్థానంలో బరిలోకి దిగనున్నాడు. గత కొంత కాలంగా పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న సూర్యకుమార్ యాదవ్‌కు ఈ సిరీస్ కీలకంగా మారనుంది. అతనిపై విమర్శలు తగ్గాలంటే బ్యాట్ ఝులిపించాల్సిందే. పేస్ ఆల్‌రౌండర్‌గా హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే ఆడనుండగా.. అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ స్పిన్నర్లుగా ఆడనున్నారు. వికెట్ కీపర్‌గా సంజూ శాంసన్‌కు అవకాశం దక్కనుంది. హిట్టర్ గురించి ఆలోచిస్తే జితేష్ శర్మ తుది జట్టులోకి వస్తాడు. స్పెషలిస్ట్ పేస్ బౌలర్‌గా బుమ్రా ఆడనున్నాడు. ఒకవేళ అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించాలనుకుంటే కుల్దీప్ యాదవ్‌పై వేటు పడుతుంది. సౌతాఫ్రికాతో మూడో వన్డేలో కుల్దీప్ యాదవ్ మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చాడు. కానీ టీమ్ కాంబినేషన్‌లో భాగంగా అతను బెంచ్‌కే పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయి.టీ20 సిరీస్‌లోని మ్యాచ్‌లు టీవీలో స్టార్ స్పోర్ట్స్ ఛానెల్లో ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. ఇక ఆన్‌లైన్, మొబైల్ ఫోన్‌లలో జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానున్నాయి. జియో సిమ్ వినియోగదారులు ప్రత్యేక రిచార్జ్ ప్లాన్స్ కలిగి ఉంటే.. వారికి జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా వస్తుంది. హాట్ స్టార్ సబ్‌స్క్రిప్షన్ ఉన్నవారు మ్యాచ్‌లను ఉచితంగా చూడొచ్చు.భారత్ తుది జట్టు(అంచనా) శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ/సంజూ శాంసన్, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్/అర్ష్‌దీప్ సింగ్ భారత టీ20 టీమ్ శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ,సంజూ శాంసన్, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్. టీ20 సిరీస్ షెడ్యూల్ ఇదే.. 1. తొలి టీ20–డిసెంబర్ 9న (కటక్) 2. రెండవ టీ20–డిసెంబర్ 11న (ముల్లాన్‌పూర్) 3. మూడవ టీ20–డిసెంబర్ 14న (ధర్మశాల) 4. నాలుగవ టీ20–డిసెంబర్ 17న (లక్నో) 5. ఐదవ టీ20–డిసెంబర్ 19న (అహ్మదాబాద్)

# భారత జట్టుకు ఐసీసీ భారీ జరిమానా




భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య డిసెంబర్ 9 నుంచి ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. కాగా.. ఈ సిరీస్ ప్రారంభానికి ముందు టీమిండియాకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) భారీ షాక్ ఇచ్చింది. భారత ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానాగా విధించింది. భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరిగింది. ఈ సిరీస్‌లో భాగంగా రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో వన్డే మ్యాచ్‌లో భారత జట్టు నిర్ణీత సమయంలో తన ఓవర్ల కోటాను పూర్తి చేయలేకపోయింది. స్లో ఓవర్ రేటును నమోదు చేసినందుకు గాను ఐసీసీ చర్యలు తీసుకుంది. నిర్ణీత సమయానికి భారత్ రెండు ఓవర్లను తక్కువగా వేసినట్లు ఐసీసీ తెలిపింది. నిబంధనల ప్రకారం ఒక్కో ఓవర్‌కు 5 శాతం చొప్పున మొత్తం రెండు ఓవర్లకు గానూ 10 శాతం ఫైన్ పడింది. ఐసీసీ ఎలైట్ ప్యానెల్ మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్సన్ ఈ శిక్షను ఖరారు చేశారు. అయితే చేసిన తప్పును, విధించిన శిక్షను టీమిండియా కెప్టెన్ కేఎల్ రాహుల్ అంగీకరిం చాడని.. ఇక దీనిపై ఎలాంటి తదుపరి విచారణ ఉండదని ఐసీసీ ఓ ప్రకటనలో తెలిపింది. కాగ వన్డే సిరీస్‌ను భారత్ 2–1తో కైవసం చేసుకుంది. ఇక మంగళవారం అనగా రేపటి నుంచి ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌కు కటక్ ఆతిథ్యం ఇవ్వనుంది.

# ఐసీసీ, బీసీసీఐకి జియో హాట్‌స్టార్ షాక్

- స్ట్రీమింగ్ పార్ట్‌నర్ బాధ్యతల నుంచి నిష్క్రమణ




క్రికెట్ ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్. మరికొద్ది రోజుల్లో జరగనున్న టీ20 ప్రపంచకప్ 2026కి ముందు ఇంటర్నేషనల్ క్రికెట్ మండలి (ఐసీసీ)తో పాటు భారతీయ క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)కు షాక్ తగిలింది. ఇప్పటి వరకు టీమ్ఇండియా మ్యాచ్‌లకు స్ట్రీమింగ్ పార్ట్‌నర్‌గా ఉన్న జియోహాట్‌స్టార్.. ఇప్పుడు ఆ బాధ్యతల నుంచి తప్పుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. రాబోయే %%20 ప్రపంచ కప్ 2026కి ముందు జియోహాట్‌స్టార్ తన ఐసీసీ ఇండియా బ్రాడ్‌కాస్టింగ్ హక్కుల ఒప్పందం నుంచి ముందుగానే వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దీంతో టీ20 వరల్డ్ కప్ కోసం ఐసీసీ ఇప్పుడు కొత్త భాగస్వాములను వెతకాల్సి ఉంది. తాజా వెలువడిన ఓ మీడియా నివేదిక ప్రకారం.. టీమ్ఇండియా మ్యాచ్‌లకు బ్రాడ్‌కాస్టింగ్ పార్ట్‌నర్‌గా ఉన్న జియోహాట్‌స్టార్.. భారీ ఆర్థిక నష్టాల కారణంగా నాలుగేళ్ల హక్కు ఒప్పందాలను మరో రెండేళ్ల ఉండగానే పక్కకి తప్పుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ విషయాన్ని జియో హాట్‌స్టార్ ఐసీసీకి తెలియజేసిందట. దీనికి ప్రత్యామ్నాయంగా కొన్ని బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీలను సంప్రదించినా వాటి నుంచి ఎలాంటి స్పందన రాలేదని తెలుస్తోంది. దీంతో 2026–29 ఏడాదికి భారతదేశ మీడియా హక్కుల కోసం ఐసీసీ కొత్త బిడ్డింగ్ సైకిల్‌ను ప్రారంభించిందని, దాదాపు 2.4 బిలియన్ డాలర్ల కోసం చూస్తుందని నివేదిక పేర్కొంది. ఈ హక్కుల కోసం సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియోలను ఓటీటీ వేదికలను స్ట్రీమింగ్ భాగస్వామిగా సంప్రదించినట్లు సమాచారం. కానీ, ఐసీసీ పెట్టిన భాగస్వామ్య ఖర్చు కారణంగా ఆయా ఓటీటీ సంస్థలు వెనుకాడుతున్నాయని తెలుస్తోంది. ఇదే నిజమైతే..ఇప్పుడీ వార్త ఐసీసీని ఇబ్బందుల్లోకి నెట్టినట్లే. ఎందుకంటే రాబోయే టీ20 ప్రపంచ కప్‌కు ఇంకా మూడు నెలల సమయం మాత్రమే ఉంది. అయితే ఈ విషయంపై అత్యున్నత క్రికెట్ బోర్డు లేదా జియోస్టార్ అధికారికంగా ఏమీ ప్రకటించలేదు. కొద్దిరోజుల్లో ప్రారంభం కానున్న భారత్ , దక్షిణాఫ్రికా టీ20 సిరీస్‌ను బ్రాడ్‌కాస్టింగ్ చేసేందుకు జియో హాట్‌స్టార్ సిద్ధమవుతోంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో భాగంగా ముందుగా ఆడిన లీగ్ మ్యాచ్‌ల ఫలితాల ద్వారా ఒక్కో గ్రూప్ నుంచి మొదటి రెండు జట్లు తదుపరి రౌండ్‌కు చేరుకుంటాయి.

# టెస్ట్, టీ20ల్లోకి షకీబ్ అల్ హసన్ రీఎంట్రీ

బంగ్లాదేశ్ క్రికెటర్ షకీబ్ అల్ హసన్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. టెస్ట్, టీ20 క్రికెట్ నుంచి తన రిటైర్మెంట్?ను ఉపసంహరించుకున్నాడు. మూడు ఫార్మాట్లలోనూ జాతీయ జట్టుకు ఆడాలని కోరుకుంటున్నట్లు షకీబ్ తెలిపాడు. గతేడాది టెస్ట్, టీ20 క్రికెట్ నుంచి షకీబ్ రిటైర్మెంట్ ప్రకటించాడు. తాజాగా ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. ఈ మేరకు ఓ పాడ్?కాస్ట్?లో వెల్లడించాడు.తాను అధికారికంగా అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్ కాలేదని బంగ్లా మాజీ కెప్టెన్ షకీబుల్ హసన్ వ్యాఖ్యానించాడు. ఈ విషయాన్ని మొదటిసారి వెల్లడిస్తున్నానని అన్నాడు. బంగ్లాదేశ్?కు తిరిగి వెళ్లి వన్డే, టెస్ట్, టీ20 పూర్తి సిరీస్ ఆడి, రిటైర్ కావడమే తన ప్రణాళిక అని చెప్పాడు. “నా ఉద్దేశ్యం ఏమిటంటే నేను అన్ని ఫార్మాట్లలో సిరీస్ ఆడి రిటైర్ అవ్వాలనుకుంటున్నాను. నేను బంగ్లా జట్టులోకి తిరిగి రావడంపై ఆశాజనకంగా ఉన్నాను. అందుకే నేను టీ20 లీగ్స్ ఆడుతున్నాను. నా రీఎంట్రీ ఉంటుందని భావిస్తున్నాను. అభిమానులు నాకు ఎప్పుడూ మద్దతు ఇచ్చారు. వారికి కృతజ్ఞతగా సొంతగడ్డపై ఒక సిరీస్ ఆడి గౌరవంగా వీడ్కోలు చెప్పాలని ఉంది. ఆ సిరీస్‌లో నేను బాగా ఆడానా? లేదా? అన్నది ముఖ్యం కానే కాదు. ఫ్యాన్స్ ఏదైనా తిరిగి ఇవ్వాలన్నదే నా కోరిక.” అని షకీబ్ చెప్పాడు.బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ షకీబ్ అల్ హసన్‌పై ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈబీసీ) కొన్నాళ్ల క్రితం నిషేధం విధించింది. ఇంగ్లాండ్?లో జరిగే పోటీల్లో బౌలింగ్ చేయకుండా షకీబ్?పై వేటు వేసింది. గతేడాది సెప్టెంబర్‌లో కౌంటీ ఛాంపియన్ షిప్‌లో సర్రే తరఫున బరిలోకి దిగాడు షకీబ్. ఓ మ్యాచ్‌లో బౌలింగ్ యాక్షన్‌పై ఫీల్డ్ అంపైర్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో వివాదం మొదలైంది. దీంతో విచారణ చేపట్టిన ఈసీబీ షకీబ్?పై చర్యలకు ఉపక్రమించింది. ఆ తర్వాత వెంటనే అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కూడా షకీబ్?పై బ్యాన్ విధించింది. ఇదే విషయంపైనా పాడ్ కాస్ట్?లో షకీబ్ స్పందించాడు.కౌంటీ ఛాంపియన్ షిప్?లో సర్రే తరఫున ఆడుతున్నప్పుడు తాను కొంచెం ఉద్దేశపూర్వకంగానే చట్టవిరుద్ధమైన బౌలింగ్ యాక్షన్?తో బౌలింగ్ చేశానని షకీబ్ అల్ హసన్ వెల్లడించాడు. “నా కెరీర్‌లో టెస్ట్ మ్యాచ్??లో నేను ఎప్పుడూ 70 ఓవర్లు బౌలింగ్ చేయలేదు. నేను టౌంటన్‌లో సోమర్ సెట్‌తో జరిగిన నాలుగు రోజుల మ్యాచ్?లో బాగా అలసిపోయాను. ఉద్దేశపూర్వకంగా అలాంటి బౌలింగ్ యాక్షన్?తో బౌలింగ్ చేశాను.” అని షకీబ్ చెప్పాడు.గతేడాది బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్ ప్రభుత్వం అధికారం కోల్పోయింది. అయితే 2024 మే నుంచి షకీబ్ అల్ హసన్ ఆ దేశానికి తిరిగి వెళ్లకపోవడం గమనార్హం. అందుకు ప్రధాన కారణం అవామీ లీగ్ మాజీ ఎంపీ అయిన షకీబ్?పై హత్య కేసులో ఎఫ్ఐఆర్ నమోదు కావడమే. అయితే షకీబ్ పాకిస్థాన్, భారత్?లో టెస్ట్ మ్యాచ్?లు ఆడాడు. కాన్పూర్‌లో భారత్‌తో జరిగిన రెండో టెస్ట్‌లో అతడు చివరిసారిగా బరిలోకి దిగాడు. ఆ తర్వాత బంగ్లాదేశ్ తరఫున అంతర్జాతీయ క్రికెట్లో బరిలో దిగలేదు. 38 ఏళ్ల షకిబ్ అల్ హసన్ బంగ్లాదేశ్ తరఫున 71 టెస్టుల్లో 4609 పరుగులు చేశాడు. అందులో ఐదు శతకాలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే టెస్టు క్రికెట్?లో 242



# నెట్స్‌లో స్మృతి మంధాన బ్యాటింగ్ ప్రాక్టీస్

టీమిండియా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన తన వ్యక్తిగత జీవితంలో జరిగిన ఒక ఊహించని పరిణామాన్ని పక్కనపెట్టి, దేశం కోసం తిరిగి మైదానంలోకి దిగారు. సంగీత దర్శకుడు పలాష్ ముచ్చల్‌తో జరగాల్సిన తన వివాహం రద్దయినట్లు ప్రకటించిన మరుసటి రోజే ఆమె క్రికెట్ ప్రాక్టీస్ మొదలుపెట్టి అందరినీ ఆశ్చర్యపరిచింది. స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్‌ల వివాహం నవంబర్ 23న జరగాల్సి ఉండగా, స్మృతి తండ్రి అనారోగ్యం కారణంగా వాయిదా పడింది. అయితే, తాజాగా ఈ పెళ్లి పూర్తిగా రద్దయినట్లు స్మృతి సోషల్ మీడియా ద్వారా ధృవీకరించిన సంగతి తెలిసిందే. “నా పెళ్లి ఆగిపోయింది. ఈ విషయాన్ని ఇక్కడితో ముగించాలనుకుంటున్నాను. దయచేసి మా కుటుంబాల ప్రైవసీని గౌరవించండి” అని ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో కోరారు. ఈ వ్యక్తిగత బాధ నుంచి తేరుకోవడానికి సమయం తీసుకోకుండా, స్మృతి వెంటనే తన కర్తవ్యానికి ప్రాధాన్యత ఇచ్చారు. డిసెంబర్ 21 నుంచి శ్రీలంకతో ప్రారంభం కానున్న 5 మ్యాచ్‌ల టి20 సిరీస్ కోసం ఆమె నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తూ కనిపించింది.“నన్ను నడిపించేది దేశమే. అత్యున్నత స్థాయిలో నా దేశానికి ప్రాతినిధ్యం వహించడమే నాకు ముఖ్యం. సాధ్యమైనంత కాలం భారత్ తరపున ఆడి ట్రోఫీలు గెలవడమే నా లక్ష్యం,” అని స్మృతి తన అంకితభావాన్ని చాటుకుంది.



TO-DAY TELANGANA Telugu News Paper
తెలుగు దినపత్రిక నిజం మా నైజం




# అవసరమైతే 24 గంటలు పనిచేయడానికైనా సిద్ధం

యంగ్ హీరోయిన్ కృతి శెట్టి, సినిమా రంగంలో పని గంటలపై జరుగుతున్న చర్చపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొందరు నటీమణులు రోజుకు 8 గంటలు మాత్రమే పనిచేస్తామని చెప్పడంపై తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. సినిమా పరిశ్రమలో అందరికీ ఒకేరకమైన నియమాలు వర్తించవని, పని గంటలనేది పూర్తిగా వ్యక్తిగత నిర్ణయమని ఆమె అన్నారు.తాను నటించిన కొత్త తమిళ చిత్రం ‘వా వాతియార్’ ప్రమోషన్‌లో భాగంగా ఐఏఎన్ఎస్‌కు ఇచ్చిన ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో కృతి శెట్టి మాట్లాడారు. “సినిమాలో అందరి పని విధానం ఒకేలా ఉండదు. ప్రతి ఒక్కరూ విభిన్నంగా ఉంటారు. ముఖ్యంగా నటీమణులు తమ జీవనశైలి, పని విషయంలో చాలా స్పష్టతతో ఉంటారు. కాబట్టి, ఎవరికి ఏది సౌకర్యంగా ఉంటుందనే దానిపైనే ఇది ఆధారపడి ఉంటుంది” అని ఆమె వివరించారు.తన వ్యక్తిగత అభిప్రాయం గురించి చెబుతూ, “నాకు ప్రస్తుతం కుటుంబ బాధ్యతలు తక్కువ. శక్తి ఉన్నంతవరకు అవసరమైతే 24 గంటలు పనిచేయడానికైనా నేను సిద్ధం. నేను ఒక డైరెక్టర్ అనుకూల యాక్టర్‌ను. 13 గంటలు నేను సెట్‌లో ఉండాలని దర్శకుడు కోరుకుంటే కచ్చితంగా ఉంటాను. ఈ సినిమా షూటింగ్ సమయంలో ఒకేసారి హైదరాబాద్, చెన్నైలలో డబుల్ షిఫ్టులు కూడా చేశాను. అయితే, ఎవరైనా తక్కువ గంటలు పనిచేస్తామంటే దాన్ని నేను తప్పుగా చూడను... అది వారి అభిప్రాయం” అని కృతి పేర్కొన్నారు.

పని గంటల విషయంలో నటీనటులు, దర్శకనిర్మాతలు ముందే మాట్లాడుకుంటే ఎలాంటి సమస్యలు రావని ఆమె సూచించారు. “ఒక నటి ఎన్ని గంటలు పనిచేయగలదో ముందే దర్శకనిర్మాతలకు తెలిస్తే, అందుకు అనుగుణంగా ప్రణాళిక వేసుకుంటారు. లేదంటే మరో నటిని ఎంచుకుంటారు. కాబట్టి, ముందస్తు చర్చలే ఈ సమస్యకు ఉత్తమ పరిష్కారం” అని కృతి శెట్టి తన అభిప్రాయాన్ని తెలిపారు.

# దూసుకుపోతున్న ‘దురంధర్’ .. 3 రోజుల్లో 100 కోట్లు!



బాలీవుడ్ సినిమా ఒకటి ఇప్పుడు బాక్సాఫీస్ ను ఒక ఊపు ఊపేస్తోంది. యాక్షన్ సినిమాలను ఇష్టపడేవారు ఈ సినిమాను గురించే మాట్లాడుకుంటున్నారు. అంతగా వాళ్లను ఆకట్టుకున్న సినిమానే ‘దురంధర్’. రణ్ వీర్ సింగ్ కథానాయకుడిగా నటించిన ఈ సినిమాకి ఆదిత్య ధర్ దర్శకత్వం వహించాడు. టైటిల్ తోనే ఈ సినిమా అందరిలోను ఆసక్తిని పెంచుతూ వెళ్లింది. పోస్టర్స్ తోనే ఈ సినిమాపై అంచనాలు .. నమ్మకాలు పెరుగుతూ వెళ్లాయి.

అలాంటి ఈ సినిమా ఈ నెల 5వ తేదీన భారీ స్థాయిలో విడుదలైంది. తొలి ఆటతోనే ఈ సినిమా హిట్ టాక్ ను తెచ్చుకుంది. యాక్షన్ డ్రామా ఆడియన్స్ కి ఒక రేంజ్ లో కనెక్ట్ అయిందనే టాక్ వినిపించింది. టాక్ కి తగినట్టుగానే రోజు రోజుకీ వసూళ్లు పెరుగుతూ వెళ్లాయి. అలా వీకెండ్ పూర్తయ్యేనాటికి ఈ సినిమా 118 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ప్రపంచవ్యాప్తంగా చూసుకుంటే ఈ సంఖ్య మరింత పెరుగుతుంది.

రణ్ వీర్ ఇంతకు ముందు చేసిన సినిమాలలో, ‘పద్మావత్’ .. ‘సింబా’ సినిమాలు తొలి మూడు రోజులలో 75 కోట్ల వసూళ్లను దాటాయి. ఆ రెండు సినిమాల వసూళ్లను అధిగమిస్తూ, ఈ సినిమా 100 కోట్ల వసూళ్లను దాటేయడం విశేషం. ఈ సినిమా జోరు చూస్తుంటే మరిన్ని రికార్డులను దక్కించుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ప్రత్యేకమైన ఆకర్షణగా ఈ సినిమాలో సంజయ్ దత్ .. అర్జున్ రాంపాల్ .. అక్షయ్ ఖన్నా .. సారా అర్జున్ కనిపించనున్నారు. ఈ సినిమా ఓటీటీ హక్కులను భారీ రేటుకు ‘నెట్ ఫ్లిక్స్’ వారు దక్కించుకున్నట్టుగా తెలుస్తోంది.

# టాలీవుడ్ లోకి హీరోగా ఎంట్రీ ఇస్తున్న నివేదా థామస్ సోదరుడు




టాలీవుడ్‌లో మరో నూతన కథానాయకుడు అడుగుపెడుతున్నాడు. ‘జై లవకుశ’, ‘జెంటిల్ మెన్’ వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి నివేదా థామస్ సోదరుడు నిఖిల్ థామస్ హీరోగా పరిచయం కాబోతున్నాడు. ఆయన నటిస్తున్న తొలి చిత్రానికి ‘బెంగళూరు మహానగరంలో బాలక’ అనే విభిన్నమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ, చిత్రబృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది.

మహి – రాజ్ దర్శక ద్వయం ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. బెంగళూరు నేపథ్యంలో సాగే ఈ కథకు సంబంధించిన పోస్టర్‌ను ఆసక్తికరంగా తీర్చిదిద్దారు. పవన్ కల్యాణ్ ‘పంజా’ సినిమా ఫస్ట్ లుక్, సత్యం కంప్యూటర్స్, ‘కొలవెరి డి’ పాట వంటి అంశాలను పోస్టర్‌పై పొందుపరచడంతో ఇది ఒకప్పటి కాలాన్ని ప్రతిబింబించే కథగా తెలుస్తోంది. సయా క్రియేషన్స్, ఫాల్కన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అఖిల్ యమ్మన్నగారి, ఎంఎస్ఎన్ మూర్తి, సీహెచ్ వీ శర్మ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

ఈ చిత్రానికి సాంకేతిక బృందం కూడా బలంగా ఉంది. ఇటీవల విజయవంతమైన ‘మ్యాడ్’, ‘జాతిరత్నాలు’ చిత్రాలకు రచయితగా పనిచేసిన ప్రవీణ్ పట్టు స్క్రీన్‌ప్లే, సంభాషణలు అందిస్తుండటం విశేషం. విశ్వదీప్ సంగీతం సమకూరుస్తుండగా, మల్లు నాయక్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలోనే సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని నిర్మాతలు తెలిపారు.

# 20 నిముషాల పాటు వెంకీ సందడి

## దర్శకుడు అనిల్ రావిపూడి

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం మన శంకర వర ప్రసాద్ గారు. ’పండగకు వస్తున్నారు’ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెంకటేశ్ కామియో రోల్ చేస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీలో వెంకీ, చిరు పాటకు సంబంధించిన వార్తతో సినిమాపై అంచనాలు పెరిగి పోతున్నాయి. ఈ చిత్రంలో వెంకటేశ్ ఎంతసేపు కనిపించబోతున్నాడనే దానిపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాన్ని షేర్ చేశాడు అనిల్ రావిపూడి. వెంకటేశ్ ఇందులో సుమారు 20 నిమిషాలు కనిపిస్తాడని చెప్పాడు. అంతేకాదు క్లైమాక్స్‌లో చిరంజీవి, వెంకటేశ్ మధ్య వచ్చే సన్నివేశాలు చాలా ఎంటర్‌టైనింగ్‌గా సాగుతాయని క్లారిటీ ఇచ్చేశాడు. ఈ కామెంట్స్‌తో మూవీ లవర్స్‌కు ఫుల్ మీల్స్ వినోదాన్ని గ్యారంటీ అని చెప్పకనే చెబుతున్నాడు అనిల్ రావిపూడి.



ఇప్పటికే మన శంకర వర ప్రసాద్ గారు నుంచి రిలీజ్ చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతుండగా.. శశిరేఖ సాంగ్ కూడా మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రంలో వీటీవీ గణెళిశ్, కేథరిన్ థ్రెసా, హర్షవర్ధన్, రేవంత్ భీమల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వెంకటేశ్ ఎక్స్‌టెండెడ్ క్యామియో పాత్ర మరింత హైలైట్ కానుందని తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి వెల్లడించారు. ఓ తాజా ఇంటర్వ్యూలో మాట్లాడిన అనిల్ రావిపూడి, వెంకటేష్ పాత్ర చాలా ఆసక్తికరంగా ఉంటుందని, కేవలం గెస్ట్ అప్పియరెన్స్ మాత్రమే కాకుండా 20 నిమిషాలపాటు ప్రేక్షకులను పూర్తిగా ఎంటర్‌టైన్ చేస్తాడని స్పష్టంచేశారు.ఇటీవల వెంకటేష్ ఒక పాట షూట్ కూడా పూర్తి చేశారు. వెంకీ ఎంట్రీతో సినిమా హాస్యభరిత వాతావరణం మరింత పెరిగేలా ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరు స్టార్లు కలిసి కనిపించడం చాలా అరుదుగా జరిగే విషయం కావడంతో, ఈ కాంబినేషన్ స్క్రీన్‌పై సూపర్ ఎనర్జీ క్రియేట్ చేయనుంది. చాలా రోజుల తర్వాత మళ్లీ పూర్తిస్థాయి కామెడీ సినిమాతో వస్తున్నందుకు చిరంజీవి కూడా ఉత్సాహంగా కనిపిస్తున్నారు.చిరంజీవి కుమార్తె సుస్మిత కొణిదెల, సాహు గారపాటి సంయుక్తంగా ఈ భారీ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# హారర్ మూవీ ఈషా ట్రైలర్ విడుదల

ఇటీవలే లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించారు బన్నీవాస్, వంశీ నందిపాటి. ఈ కాంబో తాజాగా ’ఈషా’ పేరుతో ఓ హారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతుంది. రాజు వెడ్స్ రాంబాయి ఫేం అఖిల్‌రాజ్‌తోపాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ మూవీలో హెబ్బాపటేల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్నిడిసెంబర్ 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వం వహించిన ఈ మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. ఈ ట్రైలర్‌ను గమనిస్తే.. ఇప్పటి వరకు వచ్చిన రెగ్యులర్ హారర్ థ్రిల్లర్ జానర్‌లో ఇదొక ఆసక్తికరమైన పాయింట్‌తో అల్లుకున్న భయపెట్టే కథ అనిపిస్తుంది. సినిమా రెగ్యులర్ హారర్ ఫార్ములాకు భిన్నంగా ఉండేలా కనిపిస్తుంది. మీరు ఊహించని చీకటి ప్రపంచం మరొకటి ఉంది అని ట్రైలర్ ఆసక్తికరంగా మొదలవుతుంది. ఈ ట్రైలర్‌ను చూస్తుంటే ప్రేక్షకులు ఉలిక్కిపడే ట్విస్ట్‌లు పుష్కలంగా ఉన్నాయని పిస్తుంది. దెయ్యాలు, ఆత్మలు లేవని బలంగా నమ్మే స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎక్స్ పోజ్ చేయడానికి బయలుదేరిన వీరికి, బాబ్లూ పృథ్వీరాజ్ రూపంలో ఒక సవాలు ఎదురవుతుంది.



# లైంగిక దాడి కేసులో నటుడు దిలీప్ ను నిర్దోషిగా తేల్చిన కోర్టు

మలయాళ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించిన లైంగిక వేధింపుల కేసులో ప్రముఖ నటుడు దిలీప్ ను కోర్టు నిర్దోషిగా తేల్చింది. ఇప్పటికే బెయిల్ పై బయట ఉన్న నటుడికి ఈ తీర్పుతో ఊరట లభించింది. 2017లో దిలీప్ తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని ప్రముఖ నటి ఫిర్యాదు చేయడం ఇండస్ట్రీని కుదిపేసింది. నటి ఫిర్యాదుతో దిలీప్ ను అరెస్ట్ చేసిన పోలీసులు.. ఆయనను జైలుకు తరలించారు. తర్వాత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన దిలీప్ బెయిల్ పై విడుదలయ్యారు. తాజాగా కేరళలోని ఎర్నాకుళం కోర్టు ఈ రోజు తీర్పును వెలువరిస్తూ దిలీప్ ను నిర్దోషిగా ప్రకటించింది.

